


# విజయభాను

45వ వార్షికోత్సవం
విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 12-10-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 27 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## అన్ని స్కూళ్లకూ సీబీఎస్ఈ అఫిలియేషన్

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యాశాఖపై సమీక్ష సమావేశం



అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యాశాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో స్కూళ్ల నిర్వహణ, విద్యార్థుల హాజరు, అమ్మ ఒడి, విద్యాకానుకపై అధికారులతో సీఎం విస్తృతంగా చర్చించారు.

**స్కూళ్లలో హాజరు నానాటికీ మెరుగు:**

కరోనా తర్వాత పాఠశాలల్లో పరిస్థితులు, విద్యార్థుల హాజరుపై సీఎం ఆరా. పాఠశాలల్లో కరోనా నివారణ చర్యలను అడిగి తెలుసుకున్న ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు కారణంగా పాఠశాలలపై కరోనా ప్రభావం పెద్దగా లేదని చెప్పిన అధికారులు టీచర్లందరికీ వ్యాక్సినేషన్ పూర్తయినందున వారుకూడా విధుల్లో చురుగ్గా పాల్గొంటున్నారన్న అధికారులు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కలిపి...ఆగస్టులో పిల్లల హాజరు 73 శాతంగా ఉందని,

తరువాయి 2లో..

## ప్రజా సమస్యల పరిష్కారానికి విశేష స్పందన

- ఎంపీ విజయసాయిరెడ్డి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం
- ప్రజల వద్ద నుండి నేరుగా వినతి పత్రలు అందుకున్న ఎంపీ విజయసాయిరెడ్డి




విశాఖపట్నం : ప్రజా సమస్యల పరిష్కారానికి ఉత్తరాంధ్ర వైఎస్ఆర్ పార్టీ ఇన్చార్జి, రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి చేపట్టిన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. సోమవారం సీతమ్మ దారలో తన కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. విశాఖలో ఉండే సమయంలో ప్రతిరోజు మూడు గంటల నుండి ఆరు గంటల వరకు ఈ ప్రజా వేదికను నిర్వహించనున్నారు.

ఉత్తరాంధ్ర ఇంచార్జ్ గా ఉన్న విజయసాయిరెడ్డి విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల ప్రజలు తనను కలిసి సమస్యలను నేరుగా విన్నవించుకునే విధంగా విజయసాయిరెడ్డి ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మొదటి రోజు పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ప్రజా వేదికకు హాజరయ్యారు.

పిర్యాదు దారులు తమ గ్రామ, కాలనీల సమస్యలు, అధికారుల తో ఇబ్బందులు తెలపగా మరికొందరు మాత్రం తమ వ్యక్తి గత సమస్యలను సాయిరెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కొన్ని సమస్యలను అక్కడిక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించగా, మరికొన్ని సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## ఆర్థికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్ పురస్కారం





స్టాక్‌హోమ్: ఆర్థిక శాస్త్రంలో ఈ ఏడాది ముగ్గురిని నోబెల్ బహుమతి వరిం చింది. అమెరికా శాస్త్రవేత్తలు డేవిడ్ కార్డ్, జాషువా డీ. ఆంగ్రిస్ట్, గైడో డబ్ల్యూ ఇంబె న్స్‌లు.. ఎకనామిక్స్ నోబెల్ అవార్డును గెలుచుకున్నారు. డేవిడ్ కార్డ్‌కు

తరువాయి 2లో..

## శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం జగన్



వార్త 4లో...



## ఆసరా సహాయం కుటుంబాల ఆర్థిక బలోపేతానికి వినియోగించాలి



శ్రీకాకుళం : ఆసరా సహాయం కుటుంబాల ఆర్థిక బలోపేతానికి వినియోగించాలని డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ కోరారు. నరసన్నపేట నియోజకవర్గం నరసన్నపేట మండలం ఉర్లాం గ్రామ పంచాయతీ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమ వారం జరిగిన వైయస్సార్ ఆసరా రెండో విడత నిధులు విడుదల సంబరాలకు ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ హాజరయ్యారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ వై.ఎస్.ఆర్. ఆశీస్సులు, ఆ దేవుని చల్లని దీవెనలతో దేశంలో అత్యుత్తమ సీఎంలలో జగన్ మూడవ స్థానంలో ఉన్నారన్నారు. రాజకీయాలు అంటే గొప్ప పాలన, పారదర్శకత అనుకునేలా తీర్చిదిద్దారని ఆయన చెప్పారు. పేద పిల్లలు ఇంగ్లీష్ మీడియంలో గొప్ప చదువులు చదువుకావాలని ముఖ్య మంత్రి ఇంగ్లీష్ మీడియం ను ప్రవేశ పెట్టారని తెలిపారు. పేదల ఇళ్ళు కోసమని ప్రతిష్టాత్మకంగా తీసుకొని పాతిక వేల కోట్ల రూపాయలతో భూసేకరణ చేసి లక్షలాది కుటుంబాల కళ్ళల్లో ఆనందాన్ని నింపామని చెప్పారు. వైయస్సార్ ఆసరా నిధులను కుటుంబాల ప్రగతి కోసం, ఆర్థిక అభివృద్ధి కోసం సక్రమంగా వినియోగించుకావాలని ఆయన కోరారు. పలు ప్రైవేటు భాగస్వాములతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని, వాటిలో దేని ద్వారా ప్రయోజనం కలుగుతుందో వాటిని ఎన్నుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. అందరూ రెండు డోసుల వ్యాక్సినేషన్ పూర్తి చేసుకుని కరోనా మహమ్మారిని రాష్ట్రం నుంచి తరిమి కొట్టాలని పిలుపు నిచ్చారు.

## సమాజ పురోగతికి మహిళా సారికాధికరత అవసరం



శ్రీకాకుళం(ఆమదాలవలస), : సమాజ పురోగతికి మహిళా సారికాధికరత అవసరమని శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస మండలం అక్కులుపేట గ్రామంలో సోమ వారం జరిగిన వైయస్సార్ ఆసరా రెండో విడత సంబరాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసన సభాపతి తమ్మినేని సీతారాం పాల్గొన్నారు. సభాపతి మాట్లాడుతూ సమాజం పురోగతి సాధించాలంటే మహిళలకు ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని ఆయన చెప్పారు. ఆసరా కార్యక్రమం క్రింద మహిళా సంఘాలకు ఉన్న రుణాలను నాలుగు విడతల్లో మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం జరిగిందని అందులో భాగంగా ఇప్పటికీ రెండు విడతలుగా రుణమాఫీ జరిగిందని ఆయన తెలిపారు. విద్యార్థులు చదువుల నిమిత్తం అమ్మ ఒడి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని విద్యా దీవెన, వసతి దీవెన తో మరింత సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆయన చెప్పారు. రైతు భరోసా కార్యక్రమం క్రింద రైతులకు ఏడాదికి 13,500 రూపాయలు చెల్లిస్తున్న ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి అని ఆయన పేర్కొన్నారు. వాహనమిత్ర , జగనన్న తోడు, వైయస్సార్ ఆరోగ్యశ్రీ తదితర కార్యక్రమాలను అమలు చేస్తూ అభివృద్ధి సంక్షేమం దిశగా కొనసాగుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బెండి గోవిందరావు, బొడ్డేపల్లి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవిగా చంద్రంపాలెం దుర్గమ్మ



మధురవాడ : చంద్రంపాలెం జాతర గట్టు వెలసిన శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం దుర్గాలమ్మ అమ్మవారికి సుప్రభాత సేవతో ప్రారంభమై అనంతరం పంచామృత సుగంధ జలాభిషేకములు ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు, అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి గా భక్తులకు దర్శనమిచ్చారు, కోవిడ్ నిబంధనలు పాటిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండ ఆలయ కమిటీ వారు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిళ్లా కృష్ణంనాయుడు, అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, ఆలయ కమిటీ సభ్యులు, చంద్రంపాలెం గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ ముఖ్య సభ్యులు, ఆలయ అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ, మూర్తి శర్మ, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## అన్ని స్కూళ్లకూ సీబీఎస్ఈ అఫిలియేషన్

సెప్టెంబరులో 82 శాతానికి పెరిగిందని, అక్టోబరు నాటికి 85శాతం నమోదైందని తెలిపిన అధికారులు. ప్రభుత్వం పాఠశాలల్లో హాజరు భారీగా పెరిగిందని, ప్రస్తుతం 91శాతం హాజరు ఉందని తెలిపిన అధికారులు.

'అమ్మ ఒడి' పథకం స్ఫూర్తి కొనసాగాలి:

పిల్లల్ని బడిబాట పట్టించాలన్నదే అమ్మ ఒడి పథకం ప్రధాన ఉద్దేశం, ఆ దిశగా తల్లులను, పిల్లలను చైతన్యం చేయడానికి అమ్మ ఒడి పథకాన్ని తీసుకు వచ్చాం, విద్యాకానుకను అమలు చేస్తున్నాం, వేల కోట్లరూపాయలు ఖర్చుచేసి తొలివిడతలో 15వేలకుపైగా స్కూళ్ల తీర్చిదిద్దాం అమ్మ ఒడి స్ఫూర్తి కొనసాగాలి, పిల్లలంతా బడిబాట పట్టాలి, అమ్మ ఒడి పథకం అమలు సందర్భంగా విడుదల చేసిన ఉత్తర్వుల్లో 75శాతం హాజరు ఉంచాలన్న నిబంధన పెట్టాం కోవిడ్ పరిస్థితులు కారణంగా ఆ నిబంధనలను అమలు చేయలేని పరిస్థితి నెలకొంది. రెండేళ్లుగా కోవిడ్ కారణంగా పాఠశాలలు సరిగ్గా నడవని పరిస్థితి ఏర్పడింది, అమ్మ ఒడి అమలుకు 75 శాతం హాజరు తప్పనిసరి అన్న నిబంధనను మనం పరిగణలోకి తీసుకోలేని పరిస్థితులు వచ్చాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే 2020 జనవరిలో అమ్మ ఒడి పథకాన్ని ప్రారంభించాం, మార్చి చివరి వారంలో కోవిడ్ ప్రారంభం అయ్యింది. అమ్మ ఒడి అమల్లోకి వచ్చిన 2-3 నెలలు తిరగకముందే కోవిడ్ ప్రారంభం అయ్యింది, స్కూళ్లు మూసేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. తిరిగి 2020, నవంబరు, డిసెంబరుల్లో పాఠశాలలు తెరిచాం. జనవరి 2021లో మళ్లీ అమ్మ ఒడి ఇచ్చాం, మళ్లీ రెండో వేవ్ కోవిడ్ వచ్చింది. పరీక్షలే నిర్వహించలేని పరిస్థితులు వచ్చాయి ఈ ఏడాది కూడా జూన్‌లో ప్రారంభం కావాల్సిన స్కూళ్లను ఆగస్టు 16 నుంచి ప్రారంభించాం. ఆ విద్యాసంవత్సరంలో పిల్లల హాజరును పరిగణలోకి తీసుకోవాలి, హాజరును పరిగణలోకి తీసుకుని జూన్‌లో పిల్లల్ని స్కూల్‌కు పంపే సమయంలో, విద్యాసంవత్సరం ప్రారంభంలోనే అమ్మ ఒడిని అందించాలి, అమ్మ ఒడి, విద్యాకానుక రెండూ కూడా పిల్లలు జూన్‌లో స్కూల్‌కి వచ్చేటప్పుడు ఇవ్వాలి: అకడమిక్ ఇయర్‌తో అమ్మ ఒడి అనుసంధానం కావాలి, అన్ని స్కూళ్లకూ- సీబీఎస్ఈ అఫిలియేషన్ అన్ని స్కూళ్లకూ సీబీఎస్ఈ అఫిలియేషన్ తీసుకొచ్చేదిశగా చర్యలు తీసుకోవాలి, 2024 నాటికి పిల్లలు సీబీఎస్ఈ పరీక్షలు రాసే దిశగా ముందుకు సాగాలి, ప్రతి హైస్కూల్‌కు కచ్చితంగా ప్లే గ్రౌండ్‌ఉండాలి

ఈ సమీక్షా సమావేశానికి విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుడితి రాజశేఖర్, మహిళా, శిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఏ ఆర్ అనురాధ, ఆర్థికశాఖ కార్యదర్శి ఎన్ గుల్జార్, మహిళా శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ (దిశ స్పెషల్ ఆఫీసర్) కృతికా శుక్లా, ఎండిఎం అండ్ శానిటేషన్ డైరెక్టర్ బి ఎం దివాన్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ వాడ్రేవు చినవీరభద్రుడు, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ (ఎస్‌సీఈఆర్‌టీ) బి ప్రతాప్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఆర్థికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్ పురస్కారం

సగం పురస్కారం దక్కగా.. మరో ఇద్దరు సగం ప్రైజ్‌మనీ పంచు కోనున్నారు. లేబర్ మార్కెట్ గురించి ఈ ముగ్గురు శాస్త్రవేత్తలు కొత్త అంశాలను వెలుగులోకి తెచ్చారు. దీని ద్వారా పరిశోధనల్లో విప్లవాత్మక మార్పులు వచ్చినట్లు నోబెల్ కమిటీ వెల్లడించింది. అమెరికాలోని బెర్కలే లో ఉన్న కాలిఫోర్నియా వర్సిటీ ప్రొఫెసర్ డేవిడ్ కార్డ్‌కు సగం బహుమతి దక్కనున్నది.

కార్మిక ఆర్థిక వ్యవస్థ గురించి కార్డ్ కొన్ని సూచనలు చేశారు. అమెరికాలోని మసాచుసెట్స్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ ప్రొఫెసర్ జాషువా, స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ గైడో ఇంబెన్స్‌లు.. క్యాజువల్ రిలేషన్‌షిప్స్‌ను విశ్లేషించారు. సహజ పరిశోధనల ద్వారా ఈ ముగ్గురు ఆర్థిక శాస్త్రవేత్తలు సంచలనాత్మక అంశాలను వెల్లడించారు. సామాజిక శాస్త్రంలో చాలా వరకు అంశాల్లో.. కారణం ఏంటి, దాని ప్రభావం ఏంటన్న రీతిలోనే ఉంటాయి.

అయితే అలాంటి విషయాలపై ఈ ముగ్గురూ కొత్త విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇమ్మిగ్రేషన్ వల్ల జీతంపై ప్రభావం ఉంటుందా.. ఉద్యోగంలో మార్పు ఎలా ఉంటుందన్న లాంటి అంశాలను స్టడీ చేశారు. పెద్ద చదువులు చదవడం వల్ల భవిష్యత్తులో ఆదాయం ఎలా ఉంటుంది. నిజానికి ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు వెతకడం ఈజీ కాదు. అయితే ఇలాంటి ప్రశ్నలకు ఈ ముగ్గురు శాస్త్రవేత్తలు సహజమైన రీతిలో సమాధానం ఇచ్చే ప్రయత్నం చేశారు.

## మాజీ మంత్రి. స్వర్గీయ గుడివాడ గురునాధరావు కు ఘన నివాళులు



గాజువాక : మాజీ మంత్రివర్యులు స్వర్గీయ గుడివాడ గురునాధరావు 66 వ జయంతి వేడు కలును ఘనంగా నిర్వహించారు. సోమవారం మింది గ్రామంలో అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ గురునాద రావు తనయుడు అమర్నాథ్ స్వగృహం సమీపంలో ఉన్న గురునాదరావు విగ్రహంనకు 87 వార్డ్ వైకాపా సీనియర్ నాయకులు పాల్గొని పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ల చేతులు మీదగా 87వ వార్డు సీనియర్ నాయకులు మార్పు శేషు ఆర్థిక సాయం తో స్ఫూర్తి అనాథ ఆశ్రమానికి పదివేల రూపాయలు లు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పలుగున్నవారు ప్రగడ వేణుబాబు, ముద్దుపు దామోదర్, దుగ్గపు దానప్పలు, ప్రగడ రాము, బోండా గోవిందరాజులు, ప్రగడ శ్రీనివాస్ గుంటల శ్రీను జాజుల శ్రీను, ఎస్ ఈశ్వర్ రావు, అప్పడు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన గుడివాడ గురునాధరావు



విశాఖపట్నం : మాజీమంత్రి గుడివాడ గుర్నాథరావు 66వ జయంతి వేడుకలలో భాగంగా ఆర్టీసీ కూడలి వద్ద గల స్వర్గీయ గురునాథరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాసనసభ్యులుగా, పార్లమెంట్ సభ్యులుగా, మంత్రివర్యులు గా జిల్లా అభివృద్ధికి స్వర్గీయ గుడివాడ గురునాథ్ రావు విశేష కృషి చేశారని పర్యాటక సాంస్కృతికశాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ అన్నారు.

ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు గజమాల వేసి నివాళులర్పించారు. అనకాపల్లి శాసనసభ్యులు,స్వర్గీయ గురునాథరావు కుమారుడు గుడివాడ అమర్నాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నగర మేయర్ హరి వెంకటకుమారి వియంఆర్డీఏ చైర్మన్ విజయనిర్మల శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, అన్నంరెడ్డి అదీప్ రాజ్ ,కరణం ధర్మశ్రీ , వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు , జీవీఎంసీ కార్పొరేటర్లు పార్టీ సీనియర్ నాయకులు అనుబంధ సంఘాల అధ్యక్షులు పెద్దఎత్తున గుడివాడ అభిమానులు విచ్చేశారు.



## వైఎస్ఆర్ ఆసరా మహిళలకు ఒక భరోసా

గాజువాక : రెండవ విడత వైఎస్సార్ ఆసరా పథకం రాష్ట్రంలో ఉన్న 80 లక్షల మంది డ్వాక్రా మహిళల ఆర్థికాభివృద్ధికి భరోసాగా నిలుస్తుందని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. జీవీఎంసీ 66,67వ వార్డు పరిధి డ్వాక్రా మహిళలతో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నాగిరెడ్డి పాల్గొని మాట్లాడారు.

రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ ఆసరా రెండవ విడత నగదును డ్వాక్రా మహిళల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసారు. చేశారు. తమ వార్డులో అర్హత సాధించిన పొదుపు సంఘాలకు రుణమాఫీ రెండవ విడత చెక్కులను అందజేశామన్నారు. రాష్ట్రం తీవ్ర లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల అమలులో రాజీ పడకుండా బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ పరిపాలన సాగిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ ఇమ్రాన్, జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యులు పల్లా చిన్నతల్లి జెడ్ సి శ్రీధర్, రజిని,డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## బాలబాలికలు ఇద్దరూ సమానమే

శ్రీకాకుళం : బాలబాలికలు ఇద్దరూ సమానమేనని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.సి.చంద్రనాయక్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కుటుంబంలో బాలురు బాలికలు ఇద్దరూ సమానమే తల్లిదండ్రులు తెలుసుకోవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. సామాజిక వివక్ష కారణంగా భ్రూణ హత్యలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. భ్రూణ హత్యల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సమాజంలో పెద్ద ఎత్తున చైతన్యం అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. బాల బాలికల లో తండ్రి పాత్ర కీలకమని, గ్రామస్థాయిలో ముఖ్యంగా నిరక్షరాస్యులు అయినటువంటి తల్లిదండ్రులు, ప్రజల్లో తెలియజేయాల్సిన ఆవశ్యకత ఉందని చెప్పారు. భ్రూణ హత్యలు సమాజంలో మాయని మచ్చగా మిగులుతాయని ఆయన అన్నారు. ప్రస్తుతం బాలబాలికల నిష్పత్తిలో వ్యత్యాసం బాగా ఉందని ఆయన చెప్పారు. జిల్లాలో వెయ్యి మంది బాలురకు 953 మంది బాలికలు ఉన్నారనీ ఇంతటి వ్యత్యాసం సరికాదని అసమతౌల్య స్థితికి దారితీస్తుందని అన్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో ఒక మహిళను ఎక్కువ మంది పెళ్లి చేసుకునే సాంప్రదాయం కొనసాగుతుందని చెప్పారు. ఇటువంటి వ్యవస్థ ఆదర్శవంతమైన సమాజానికి మంచిది కాదని స్పష్టం చేశారు. మహిళల పురోగతి ఎక్కడ ఉంటుందో ఆ సమాజం అన్ని విధాల రాణిస్తుందని పేర్కొన్నారు. భ్రూణ హత్యలు నివారించి బాలికల నిష్పత్తి పెంచాలన్నారు. భ్రూణ హత్యలు జరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని చెప్పారు.

# పుస్తక రచన క్లిష్టమైన ప్రక్రియ

**- విద్యార్థులకు ఉపయుక్తంగా సులభ రీతిలో తీర్చిదిద్దాలి**
**- వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**


పుస్తకాలను ఆవిష్కరిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

ఆంధ్రాయూనివర్శిటీ : పుస్తక రచన ఎంతో క్లిష్టమైన ప్రక్రియని, దీనిని సమర్ధవంతంగా ఆచార్యులు నిర్వహించడం ఎంతో మంచి పరిణామమని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం తన కార్యాలయంలో శ్రీకాకుళం పురుషుల డిగ్రీ కళాశాల అధ్యాపకుడు ఎస్.ఎస్ భూషన్ రచించిన డిగ్రీ మెదటి సెమిష్టర్, రెండో సెమిష్టర్ ఇంగ్లీషు పాఠ్యపుస్తకాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయుక్తంగా, సరళమైన భాషలో ఆకట్టుకునే విధంగా రచనా శైలి ఉండటం పట్ల రచయితలను అభినందించారు. పుస్తక రచయిత ఎస్.ఎస్ భూషణ్ మాట్లాడుతూ విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పాఠ్యపుస్తకం, సమా ధానాలు ఒకే సంచికలో తీసుకురావడం జరిగిందన్నారు. భాషా శాస్త్రాలలో విభిన్న అంశాలను పొందుపరుస్తూ, ప్రతీ పాఠ్యాంశం తెలుగు అనువాదాలు సైంతం అందించడం జరిగిందని పుస్తక రచయిత అన్నారు.

## శరభన్నపాలెంలో
# తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు


మాట్లాడుతున్న శివప్రసాద్

కొయ్యూరు : కొయ్యూరు మండలం శరభన్నపాలెం గ్రామంలో తాగునీటి సమస్యతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సేవా దృక్పధంతో నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ వారిని కోరడంతో రాంకీ ఫౌండేషన్ ఈ విషయంపై స్పందించి తాగునీరు సమస్య లేకుండా ఉండటం కొరకు ఆర్ఒ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ముందుకు వవచ్చి స్థలం చూడటం జరిగింది. ఆర్ఒ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయనున్నారు. అరకు పార్లమెంట్ పరిధిలో తాగునీటి సమస్యలను ఎంపి మాధవికి కూడా నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ నుండి తెలియజేయడం జరిగిందని, అలాగే ఎంపి రాంకీ ఫౌండేషన్ ద్వారా వేరే ఫౌండేషన్ల ద్వారా ఆర్ఒ ప్లాంట్‌లు సుమారు 50 పెట్టాలని నిర్ణయిం చుకోవడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో 50 ఆర్ఒ ప్లాంట్‌లు అందుబాటులోకి రానున్నాయని అరకు ఎంపి మాధవి తెలిపారు. ఈ సందర్భంగా అరకు ఎంపి మాధవి శరభన్నపాలెం గ్రామ పంచాయతీ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్, వైసిపి నాయకులు, గ్రామ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ని వెంటనే కొనసాగించాలి

**టిఎన్ఎస్ఎఫ్ అరకు పార్లమెంట్ అధ్యక్షుడు తమర్ల సత్యనారాయణ డిమాండ్..**




పాడేరు : పాడేరు ఐ.టి.డి.ఎ ప్రాజెక్టు అధికారికి తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ అరకు పార్లమెంట్ అధ్యక్షలు తామర్ల సత్య నారాయణ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించడం జరిగింది. దశాబ్దాలుగా ఎస్సీ. ఎస్టీ పేద విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడానికి ఉద్దేశించిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీమ్ పథకాన్ని తక్షణమే పునరుద్ధరించాలి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దశాబ్దాలుగా అమలవుతున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని పునరుద్ధరించాలి.

ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులకు అందుబాటులో ఉన్న కార్పొరేట్ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు ఉద్దేశించిన బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని రద్దు చేయడం పేద విద్యార్థులకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుంది అని బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని కార్పొరేట్ యాజమాన్యాలు దుర్వినియోగం చేస్తున్నారన్న కారణంతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను దూరం చేయడం వలన విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది అని బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో దుర్వినియోగం కాకుండా అరికట్టి తక్షణమే ఆ పథకాన్ని పునరుద్ధరించి పేద విద్యార్థు లకు న్యాయం చేయాలి 2021-22 విద్యా సంవత్సరానికి సంబంధించి బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం నోటిఫికేషన్ విడుదల చేసి పథకాన్ని అమలు చెయాలి అని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏ. గంగాధర్ నాయుడు టిఎన్ఎస్ఎఫ్ వైస్ ప్రెసిడెంట్ అరకు పార్లమెంట్ జె. నాని టీఎన్ఎస్ఎఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి, వి. త్రినాధ్ టిఎన్ఎస్ఎఫ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్, జి టి. ఎం.నాయుడు తదితరులు పాల్గొన్నారు,

# ఆత్మీయ సమావేశం

మాకవరపాలెం : మాకవరపాలెం మండలం పైడిపాల, బూరుగుపాలెం ఎంపిటిసిలుగా గెలుపొందిన రుత్తల యర్రాపాతుడు దంపతులు తెలుగుదేశం పార్టీ నుండి గెలుపొందిన సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రుత్తల యర్రాపాత్రుడు దంపతులకు అభినందనలు తెలియజేశారు. త్వరలో మండల వారీగా ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని మండలంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగిరేలా చూస్తామని తెలియజేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని మండల ప్రజలకు అండగా ఉంటామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బోళెం ముత్యాలపాప, ఆడారి శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ చైర్ పర్సన్‌ను కలిసిన

**గొలుగొండ జెడ్పీటీసీ గిరిబాబు**


జిల్లా పరిషత్ అధ్యక్షులను కలిసిన గిరిబాబు

గొలుగొండ : గొలుగొండ జెడ్పీటీసీ సుర్ల గిరి బాబు జిల్లా పరిషత్ అధ్య క్షులు జై సుభద్రను మర్యాదపూర్వ కంగా కలిసి అభినందనలు తెలియ జేశారు. గొలుగొండ మండలం అభివృద్ధికి తమ వంతు సహకారం అందిం చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో చీడిగుమ్మల ఎంపిటిసి లెక్కల అప్పలనాయుడు, ఉప సర్పంచ్ కసిరెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

# స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాసరావు ప్రధమవర్ధంతి పురస్కరించుకుని మీ స్మృతి పథంలో గళ నివాళి కార్యక్రమం



విశాఖపట్నం : స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాసరావు ప్రధమవర్ధంతి పురస్క రించుకుని ఆయన అభిమానులు ద్వారకానగర్ వద్దగల పౌర గ్రంథాలయంలో మీ స్మృతి పథంలో గళ నివాళి అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా ముఖ్య నాయకులు, ఆంధ్రవిశ్వవిద్యాలయ ఆచార్యులు, ఉపకులపతులు, వైద్యులు, న్యాయవాదులు, పాత్రికేయులు పాల్గొని ద్రోణంరాజు శ్రీనివాస్‌తో మరియు ద్రోణంరాజు కుటుం బంతో ఉన్న అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం మాజీ రెక్టార్ ఎ.ప్రసన్న కుమార్ మాట్లాడుతూ విశాఖపట్నం అభివృద్ధిలో ద్రోణంరాజు సత్యన్నారాయణ లాగనే శ్రీనివాసరావు కూడా ఎంతో కృషి చేశారని తెలిపారు, అనంతరం బీజేపీ నాయకులు విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ శ్రీనివాసరావుది నాది వేరే పార్టీ అయినకూడా ఎల్లప్పుడూ ప్రజా సమస్యలపైన చర్చించి పరిష్కారాల కోసం విశ్లేషించేవారని అలాంటి నాయకుడిని కోల్పోవడం విశాఖపట్నానికి తీరని లోటుఅని అన్నారు.. అలాగే పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు మాట్లాడుతూ ద్రోణంరాజు కుటుంబానికి వారి కుటుంబానికి మంచి అనుబంధం ఉందని, అలాగే ద్రోణంరాజు సత్యన్నారాయణకి అప్పలనరసింహం గారికి మంచి అనుబంధం ఉండేదని తర్వాత కాలంలో శ్రీనివాస్ నేను మంచి సోదరభావాలతో పనిచేసమని తెలియజేసారు.అలాగే కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు నర్సింగరావు మాట్లాడుతూ ద్రోణంరాజు సత్యన్నారాయణ స్టీల్ ప్లాంట్ ఉద్యమానికి ఎంతో కృషి చేశారని ఆయన బాటలోనే శ్రీనివాసరావు కూడా ఎల్లప్పుడూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసారని వారిని ఇంతత్వరగా కోల్పోవడం చాలా బాధాకరం అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ వుడా చైర్మన్ పిఎస్ఎన్.రాజు, సెంచురియన్ విశ్వవిద్యాలయం ఉపకులపతి జిఎస్ఎన్.రాజు, లీడర్ రమణమూర్తి, మహిళ నాయకురాలు పేడాడ రమణి కుమారి, మంత్రి రాజశేఖర్, జివియంసి సీఎంఓ శాస్త్రి, రామ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ గుడిలో ఎల్ఈడీ స్క్రీన్ పై
# అన్యమత ప్రచారం తగదు

భీమునిపట్నం : విజయవాడలో దుర్గమ్మ గుడిలో నవరాత్రి ఉత్సవాల కోసం ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ పై అన్య మత ప్రచారాలు చేయడంను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందనీ విశాఖపట్నం ధార్మిక సెల్ కన్వీనర్ లయన్ డాక్టర్ సత్తరవు వాయునందనరావు అన్నారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ వై సి పి గవర్నమెంట్ చేసే ప్రతి పనిలోనే హిందూ దేవాలయాలపై, హిందూ పండుగల పైన ఏదో రకంగా ఏదో ఒక మత కలహాలు సృష్టిస్తుందనీ ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విధంగా చేయడం చాలా బాధాకరంగా ఉందనీ తెలిపారు.ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందించి పూర్తిస్థాయి దర్యాప్తు చేసి ఇలాంటి తప్పిదాలు జరగకుండా హిందువుల మనోభావాలు గాయపడకుండా చేస్తారని కోరుకుంటున్నానని చెప్పారు.

మనం భారతదేశంలోనే ఉన్నామాలేదా ఇంకా వేరే దేశంలో ఉన్నామా అని అనిపిస్తుందనీ చెప్పారు.

హిందువుల కు ఇబ్బంది కలిగే విధంగా చేయడం అనేది వైఎస్సార్ పార్టీ గవర్నమెంట్ కి తగదనీ, ఇలాంటి తప్పిదాలు మరోసారి జరిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# విశాఖ మన్యంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర పర్యటన

**జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కు పాడేరు ఎమ్మెల్యే, కార్యకర్తలు ఘన స్వాగతం**




పాడేరు : విశాఖ జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం తొలిసారిగా విశాఖ ఏజెన్సీ పాడేరు, ఆరుకు ,హుంకుపేట, పెదబయలు మీదుగా ముంచంగిపుట్టు వరకు పర్యటనకు వచ్చిన అరబీరు సుభద్రకు పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, రాష్ట్ర మెడికల్ కౌన్సిలింగ్ నెంబర్ డాక్టర్ తామార్చ, నర్సింగరావు వైఎస్ఆర్ కార్యకర్తలు అభిమానులు సాధారణ ఆహ్వానం పలికరు. ముందుగా పాడేరులో గల మన్యం ఆరాధ్యదైవం శ్రీ మోదకొండమ్మవారిని అలాగే ఉమా నీలకంటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో చైర్ పర్సన్ దంపతులకు, ఎమ్మెల్యే భగ్యలక్ష్మి దంపతులు అలాగే అభిమానులు పుష్ప గుచ్ఛాలు ఇచ్చి దుశ్శాలువ కప్పి న న్మా నిం చా రు. అ మ్మ వా రి మెమోట్ ఇచ్చి జ్ఞాపికల్ని అంద జేశారు. అనంతరం పాత బస్టాండ్ వద్ద గలా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, దివంగత నేత మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి,విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.అక్కడ నుండి అరకు పర్యటనకు వెళ్లారు. తిరిగి ప్రయాణంలో హుకుంపేట, పెదబయలు మీదుగా ముంచంగిపుట్టు వెలరు. ఈ సందర్భంగా మన్యం ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని న్యాయం చేస్తానని జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభద్ర ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై వెలసియున్న
## శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానమునకు
**శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నుండి పట్టు వస్త్రములు బహుకరణ**



విశాఖపట్నం : శరన్నవ రాత్రులు సందర్భంగా ఇంద్ర కీలాద్రిపై వెలసియున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానమునకు విశాఖపట్నం బురుజు పేట నందు వేంచేసి యున్న శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నుండి పట్టు వస్త్రములు బహుకరణ. ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణాధికారులు డి.భ్రమ రాంబ మరియు ఎస్.జ్యోతి మాధవి సహాయ కార్యనిర్వాహణాధికారి పి.రామారావు ఉప కార్యనిర్వహక ఇంజనీరు బి. రాంబాబు వేద పండితులు ఎం. భీమ శంకర శాస్త్రి ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## పెనుసవాలుగా పర్యావరణం

వ్యవసాయం-పర్యావరణ యూనిట్‌గా స్థానిక సాంకేతిక పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆహార, పోషక వ్యవస్థల్లో నష్టాలను నివారించాలి. పంటల మార్పిడి, జీవ సేంద్రియ ఎరువులు, జీవ నియంత్రణ పద్ధతులు, పర్యావరణ వ్యవస్థతో ఇమిడ్చి, ఆధునికతను జోడించడం ద్వారా వ్యవసాయాన్ని సుస్థిరపరుచాలి. భూమి ఆరోగ్య పరిరక్షణ, నీటి సంరక్షణ, భూసారం పెంపొందింపు, నేల కోతను నివారించటం ద్వారా ఉత్పాదకతను పెంచడం దీర్ఘకాలిక లక్ష్యంగా ఎంచుకోవాలి. పర్యావరణ మార్పులను ఎదుర్కొనేందుకు కేవలం భారత్ అనుకుంటేనే కాదు, స్థానిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమగ్ర కార్యాచరణ అవసరం. కోపెన్ హాగెన్ సదస్సులో నిర్ణయించినట్లుగా ఉద్గారాలను తగ్గించటం ద్వారా ఉష్ణోగ్రత పెరుగకుండా భారత్ కృషిచేయాలి. పర్యావరణ మార్పులకు అనుకూల విధానాలను రూపొందించుకుంటూనే, అభివృద్ధి చెందిన దేశాలు కార్బన్ ఉద్గారాల విడుదలకు మూల్యం చెల్లించేవిధంగా ఒత్తిడి తెస్తేనే పర్యావరణం పరిరక్షించబడుతుంది. పర్యావరణ మార్పులు వ్యవసాయంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఫలితంగా ఆహారభద్రతపై నీలినీడలు అలుముకున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటికే యుద్ధ ప్రాతిపదికన హరితహారంతో మొక్కలు వనాల పెంపకం చేపట్టింది. అనావృష్టిని ఎదుర్కొనేందుకు చెరువుల పునరుద్ధరణ దాదా పు పూర్తయ్యింది. పంటల వైవిధ్యీకరణకు బాటలువేసింది. దీంతో పర్యావరణ మార్పులు విపరీతంగా చోటు చేసుకున్న ప్పటికీ, సాగును సజావు గా సాగించేందుకు సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తున్నది. ఒక్క మాట లో చెప్పాలంటే, పర్యావరణ మార్పులను తట్టుకునేందుకు, తెలంగాణ ప్రభుత్వం ముందస్తుగానే తయారైందని తెలుస్తున్నది. వాతావరణ మార్పులతో అభివృద్ధి దేశాల్లో ఆహారధా న్యాల ఉత్పత్తి తరిగిపోతున్నది. మరో రెండు సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత పెరిగి తే దేశంలో ప్రధాన ఆహారపంట వరి ఉత్పాదకత హెక్టారుకు ఒక టన్ను తగ్గిపోనున్నది. 2050 నాటికీ ఒక్క డిగ్రీ ఉష్ణోగ్రత పెరిగినా, దేశంలో మరో ప్రధాన ఆహారపంట గోధుమ ఉత్పాదకత తగ్గిపోతుంది. సాగుకు అనుకూల భూమి తగ్గిపోనున్నది. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటరకాలు సాగుకు పనికిరావు. ఏడాదికి ఒక్క మన దేశంలోనే దాదాపు 70 లక్షల టన్నుల మేర ఉత్పత్తి పడిపోనున్నది. దీనికితోడు ఆకస్మిక వరదలు, వర్షాల లేమి సంభవించనున్నాయి. 2009లో సంభవించిన అననుకూల వర్షాభావ పరిస్థితుల వల్ల, ఒక కోటి 50 లక్షల టన్నుల వరి, 40 లక్షల టన్నుల ఇతర ఉత్పత్తి పడిపోయింది. పర్యావరణ మార్పుల వల్ల, అసాధారణ పరిస్థితులు భారత వ్యవసాయంలో చోటుచేసు కుంటున్నాయి. అసాధారణ వాతావరణ పరిస్థితులున్న దేశాల్లో భారత్ ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉన్నది. ఒక్క 2015లోనే దేశంలో 15 రాష్ట్రాలు వీటి ప్రభావాన పడితే, దాదాపు 33 శాతం పంటల సాగు విస్తీర్ణం దెబ్బతిన్న ది. ఇరువై వేల కోట్ల రూపాయల పైనే రైతులు నష్టపోయారు. పంటల బీమా లాంటి పథకాలతో ఆదుకుంటే తప్ప, రైతు సాగులో నిలబడలేరని భారత హరితవిప్లవ పితామహులు స్వామినాథన్ గుర్తుచేయాల్సి వచ్చిం ది. ఇది దేశ ఆహారభద్రతకు ప్రత్యక్ష హెచ్చరిక. ఎంత త్వరగా పరిష్కారం వెతికితే, అంత త్వరగా దేశం, ఆహార భవిష్యత్తు భద్రంగా ఉంటుంది. తెలుగు రాష్ట్రాలకు మరిన్ని పర్యావరణ సవాళ్లు పొంచి ఉన్నట్లు ప్రపం చబ్యాంకు షాక్ వేవ్స్' నివేదిక తెలుపుతున్నది. పర్యావరణ మార్పుల ప్రభావాన్ని గత 25 ఏండ్లలో అధ్యయనంలో 14 శాతం ప్రజలు పేదరి కం నుంచి బయటపడితే, ఏడాదికి సరాసరిన 12 శాతం ప్రజలు మళ్లీ పేదరికంలోకి నెట్టివేయబడుతున్నారు. ఎండల తీవ్రత, వర్షాల లేమి వల్ల, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గత 25 ఏండ్లలో 15 వేల మందికి పైగా పేదలు చనిపోయారు. ప్రపంచంలో సూడాన్ దేశం తర్వాత, అత్యధిక మరణాలు జరిగినయి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే. 2030 నాటికీ ఐదు శాతం మేర ఆహారధాన్యాల ఉత్పత్తి పడిపోతుంది. దీంతో పేదరికం పెరుగనున్నది. 2030 నాటికీ పేదరిక నిర్మూలన చర్యలు చేపట్టకపోతే, పేదరికం 30 శాతానికి చేరుకోనున్నది. కరువు, నీటికొరత, తద్వారా పంట నష్టాల వల్ల పంటల దిగుబడులు తగ్గి ఆహారకొరత పెరగనున్నదని నివేదిక తెలిపింది.

## శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం జగన్



తిరుమల: తిరుమల శ్రీవారిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దర్శించుకున్నారు. సాంప్రదాయ పంచకట్టుతో శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రికి వేద పండితులు ఆశీర్వచనాలు ఇచ్చారు. టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సీఎంకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం 2022 టీటీడీ క్యాలెండర్, డైరీ సీఎం వైఎస్ జగన్ ఆవిష్కరించారు. అనంతరం గరుడ వాహన సేవలో సీఎం పాల్గొన్నారు. తిరుపతి, తిరుమలలో పర్యటిస్తున్న సీఎం వైఎస్ జగన్.. పలు అభివృద్ధి కార్యక్రమాలను సోమవారం ఆయన ప్రారంభించారు. ముందుగా తిరుపతి బర్డ్ ఆసుపత్రిలో శ్రీపద్మావతి చిన్న పిల్లల కార్డియాక్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం అలిపిరి వద్దకు చేరుకున్న సీఎం జగన్.. శ్రీవారి పాదాల వద్ద నుంచి తిరుమలకు నడక మార్గం, పై కప్పును, గోమందిరాన్ని ప్రారంభించారు. అక్కడ నుంచి తిరుమల చేరుకున్న సీఎం వైఎస్ జగన్‌కు పద్మావతి అతిథి గృహం వద్ద టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో, మంత్రులు స్వాగతం పలికారు. అనంతరం బేడి ఆంజనేయ స్వామిని సీఎం దర్శించుకున్నారు.















## సమకవి సమయం

### కర్తవ్య పాలన

కర్తవ్యోన్ముఖులను గావించునది
ఋణమార్గంలో నడిపిస్తూ
గమ్యానికి చేర్చునది
అరిషడ్వర్గాలను లోబరుచుకొని
కోరికల గుర్రాలకు పగ్గాలు వేసి
శాంతి, అహింస, కరుణ, ప్రేమ
దైవిక గుణాలను అలవర్చునది
భక్తి కరదీపిక భగవద్గీత
ఇష్టదేవతా సాక్షాత్కార మొనరించునది
భక్తి, జ్ఞాన,యోగ మార్గములలో
జీవితానికి దివ్యత్వం ఒసంగునది
స్వస్వరూప సాక్షాత్కారం ప్రసాదించునది
సకల మానవాళికి కర్తవ్య పాలన దిశగా
నడిపించు దివ్య, పవిత్ర గ్రంథం భగవద్గీత

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : ఆశ్వీయుజ; తిథి : సప్తమి రా.1.44; మూల సా.4.18; వ.సా.2.48ల 4.17; వ.రా.1.18ల 2.48.

మంగళవారం 12-10-2021

**మేషం** : శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం.మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కాన వస్తుంది. **మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కార మవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంత మంది మీ నుంచి ధనం లేక ఇతత్రా సహాయం అర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అను కూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్య లెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతు లకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కాన వస్తుంది.

## సంకీర్తన

# ఆపదలో ఆదుకునే నారసింహుడు



నరసింహస్వామి తన భక్తుడైన ప్రహ్లాదుడిని రక్షించడం కోసమే ఆవిర్భవించాడు కనుక, భక్తులను ఆదుకోవడంలోను .. అనుగ్రహించడంలోను ఆయన ఎంత మాత్రం ఆలస్యం చేయడని అంతా విశ్వసిస్తుంటారు. ఆ స్వామి కొలువైన ప్రాచీనమైన క్షేత్రాల్లో ప్రకాశం జిల్లా పరిధిలో గల 'సింగరాయ కొండ' ఒకటిగా కనిపిస్తూ వుంటుంది. ఈ క్షేత్రం మహిమాన్వితమైనదని చెప్పబడే ఎన్నో సంఘటనలు ఇక్కడ కథలు .. కథలుగా వినిపిస్తూ వుంటాయి.

పూర్వం ఈ స్వామిని అర్చించే పూజారి, పసివాడైన తన బిడ్డతో సహా ఆలయానికి వెళ్లి, స్వామివారికి నైవేద్యం సమర్పించి వెనుతిరిగాడట. తన బిడ్డను ఆలయంలో మరిచిపోయి వెళ్లిన ఆయనకి, చాలా సేపటి తరువాత ఆ విషయం గుర్తుకు వచ్చింది. తన మతిమరుపుకు తిట్టుకుంటూ, పరుగు పరుగున ఆలయం దగ్గరికి చేరుకున్నాడు. పిల్లవాడు ఆకలితో ఏడుస్తూ ఉంటాడని అనుకుంటూ, ఆతృతగా తలుపులు తెరిచాడు.

ఆలయంలో ఆడుకుంటోన్న పిల్లవాడిని చూసి ఆనందంతో పొంగిపోయాడు. పిల్లవాడిని అక్కున చేర్చుకుని ''ఆకలి వేయలేదా?'' అని అడిగితే, నరసింహస్వామి మూర్తిని చూపించి ఆయన తనకి అన్నం తినిపించాడని చెప్పాడట. స్వామి ఇక్కడ ప్రత్యక్షంగా ఉన్నాడని చెప్పడానికి ఇదొక నిదర్శనమని చెబుతుంటారు. ఇక్కడి నారసింహుడు మనసున్నవాడనీ .. మహిమగలవాడనీ .. ఆపదలో ఆదుకునే బంధువని విశ్వసిస్తుంటారు.

## ఈ శకునం శుభసూచకమే !

ఏదైనా ఒక ముఖ్యమైన పనిమీద ఎక్కడికైనా వెళ్లాలని అనుకున్నప్పుడు, శకునం చూసుకుని బయలుదేరుతూ వుంటారు. కాస్త ఆలస్యమైనా మంచి శకునం చూసుకునే అడుగు బయటికి పెడుతుంటారు. ఇలా మంచి శకునం చూసుకుని బయలుదేరడం వలన, వెళ్లిన పని సఫలీకృతమవుతుందనే విశ్వాసం పూర్వకాలం నుంచీ వుంది. ఎవరికి వాళ్లు తాము తలపెట్టేకార్యాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తికావాలనే ఆశిస్తారు. అందుకే శకునానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుంటారు.

ఈ నేపథ్యంలో కొన్ని శకునాలు మంచివిగా ... మరికొన్ని శకునాలు అందుకు విరుద్ధమైనవిగా చెప్పబడుతున్నాయి. ఇక కార్యసిద్ధిని కలిగించే శకునాలలో పూలు - పండ్లు కనిపిస్తూ వుంటాయి. సాధారణంగా దైవదర్శనానికి వెళ్లాలని అనుకోగానే ముందుగా గుర్తుకువచ్చేది పూలు .. పండ్లే. భగవంతుడిని పూలతో అలంకరిస్తూ .. అర్చిస్తూ వుంటారు. ఆయనకి వివిధరకాలైన పండ్లను నైవేద్యంగా సమర్పిస్తూ వుంటారు.

ఇక శుభకార్యాలలోను పూలు - పండ్లకి ప్రధానమైన స్థానం ఇవ్వబడుతుంది. ఇవి లేకుండా శుభకార్యమనేది జరగనే జరగదు. దీనినిబట్టి పూలు - పండ్లు ఎంతటి శుభప్రదమైనవో అర్థంచేసుకోవచ్చు. అందువలన పూలబుట్టతో గానీ .. పండ్లబుట్టతో గాని ఎవరైనా ఎదురురావడం శుభసూచకంగా విశ్వసించడం జరుగుతోంది. పూలతోను ... పండ్లతోను కూడిన శకునం మంచిదిగా భావించి వెంటనే బయలుదేరవచ్చని స్పష్టం చేయబడుతోంది.

**CHANGE OF NAME**
I, POTHANA BOYINA ASHOK RAJ (Old name) S/o. POTHANA BOYINA VENKATA SUDHAKAR R/O 6-263/2, LAKSHMI NILAYAM, SRI SAI NAGAR, SIMHACHALAM, VIZAG changing my name from POTHANABOYINA ASHOK RAJ (OLD Name) to POTHANABOINA ASHOK RAJ (New Name) S/o.POTHANABOINA VENKATA SUDHKAR henceforth being called as POTHANABOINA ASHOK RAJ (New Name) for all purposes.

# విప్లవాత్మకమైన మార్పులకు సీఎం జగన్ కృషి

దేవరాపల్లి : రాష్ట్రంలో కులం, మతం, వర్గం అనే భేదం లేకుండా అందరికీ సమాన నిష్పత్తిలో పథకాలు అమలు చేసే ఘనత సీఎం వై ఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని ప్రభుత్వ విప్, మాడుగుల శాసనసభ్యులు బూడి ముత్యాల నాయుడు అన్నారు. మండల కేంద్రం దేవరాపల్లిలో ఆదివారం హైస్కూల్ ఆవరణలో డ్వాక్రా సంఘాలకు అమలు చేస్తున్న ఆసరా పథకాన్ని ఎమ్మెల్యే బూడి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సువర్ణ పరిపాలన కోసం పాదయాత్ర చేసి ఈ విధంగా కష్టాలను, సుఖాలను తెలుసుకొని నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత తు.చ.తప్పకుండా ఇచ్చిన పథకాలను అమలు చేసే విధంగా పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం చేకూర్చేలా పరిపాలన సాగిస్తున్నారని ఆయన అన్నారు. దేవరాపల్లి మండలంలో 999 డ్వాక్రా గ్రూపులకు సుమారు ఆరు కోట్ల రూపాయల చెక్కును ఆదివారం అంద జేశారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి పథకాలను అమలులోకి తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. గతంలో డ్వాక్రా సంఘాలు తీసుకున్న అప్పులకు వడ్డీ చెల్లిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఒక్కరి ఖాతాలో నేడు డబ్బులు చెల్లించే విధంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న చర్యలు ప్రతి ఒక్కరికి ఆదర్శనీయం ఉంటాయని భావిస్తున్నామన్నారు, శాశ్వత పేదరిక నిర్మూలన చేసే కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో పేద ప్రజల అభ్యున్నతి కోసం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పును తీసుకురావడం కోసం సీఎం జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. అంతకుముందు సీఎం చిత్రపటానికి డ్వాక్రా మహిళలు పాలాభిషేకం చేసి, పూల మాలలతో అభినందనలు తెలిపారు.

# చిల్లపేట భవానీలు విజయవాడకి సైకిల్ యాత్ర



భీమునిపట్నం: జగన్మాత ఇంద్రకీలాద్రిపై వెలిసిన తల్లి,దేవి నవరాత్రులు సంద ర్భంగా మాల ధరించి, విజయవాడ కనకు దుర్గమ్మ తల్లి దర్శనాన్నికి సైకిల్ ద్వారా మొక్కు తీర్చు కొనేందుకు సోమవారం చిల్ల పేట గ్రామం నుండి విజయ వాడకి బయలు దేరి వెళ్ళారు. ఇందులో భవానిలు చిల్ల. ఎర్రయ్య రెడ్డి(గురు భవాని), వరదా.శ్రీనివాస్(గురు భవాని), చిల్ల.దుర్గా సంతోష్ కుమార్ రెడ్డి,వెయుక్క.నురేంద్ర.లు బయలుదేరే వెళ్ళారు .ఈ కార్యక్రమంలో వైఎస్సా ర్సీపీ పట్టణ యూత్ అధ్యక్షుడు బింగి.హరికిరణ్ రెడ్డి,చిల్ల. సూరి నరసయ్య రెడ్డి, చిల్ల. మణికంఠ రెడ్డి, నెదురి.శ్రీను,చిల్ల.మహేష్ రెడ్డి తదితరులు గ్రామ యువకులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ సేవలు అభినందనీయం

## కలపాక సర్పంచ్ బొండా కనకారావు



పరవాడ : ఎన్టీపిసి సేవలు అభినం దనీయమనీ కలపాక సర్పంచ్ బొండా కనకారావు అన్నారు. సోమ వారము పర వాడ మండలం కలపాక పంచాయితీ లోఎన్టీపిసి సియస్ నిధులు 22 లక్షలు రూపాయలు తో ఒవర్ హెడ్ వాటర్ ట్యాంక్ 40000 లీటర్స్ శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో కలపాక గ్రామ సర్పంచ్ బోండా కనకారావు ఎన్టీపిసిడిప్యూటీ మేనేజర్ (సియస్ అర్) ప్రకాష్‌రావు, సియస్ అర్ అసిస్టెంట్ మేనేజర్ సిహెచ్ రంగారావు రావు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొండా కనకా రావు మాట్లడుతూ ఎన్టీపిసి సేవలును కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ సియస్ అర్ కుమారి చారు పతక్, అర్ డబ్లూయస్ డిఇ విజయలక్ష్మి, అర్ డబ్లూయస్ ఎఇ షణ్ముఖ, ఎంపీటీసీ సప్పా ప్రభ, పంచాయతీ కార్యదర్శి జాన్ రత్నం, రమణ, ఇంజనీరింగ్ సహాయకుడు నరేంద్ర కుమార్, సచివాలయం సిబ్బంది, పార్టీ కార్యకర్తలు, వాలంటీర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విశాఖ ఆటో రిక్షా కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో

# విశాఖ రైల్వేస్టేషన్‌లో అమరలైన రైతులకు పుష్పాంజలి




విశాఖపట్నం : ఉత్తరప్రదేశ్ రైతులపై కార్లతో తొక్కించి, కాల్పులు జరిపి రైతులను హత్యలు చేసిన కేంద్రబిజెపి హోంశాఖ సహాయ మంత్రి అజయ్‌మిశ్రాని తక్షణమే భర్తరఫ్ చేయాలని, మంత్రి తనయుడు అశిష్ (సోనూ) మిశ్రాను కఠినంగా శిక్షించాలని విశాఖ ఆటో రిక్షా కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి దౌలపిల్లి అప్పలరాజు డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం చేసిన రైతు, ప్రజా వ్యతిరేక 3నల్ల చట్టాలను రద్దు చేయాలని కోరుతూ గత 320 రోజులుగా దేశవ్యాప్తంగా రైతులు ఆందోళన చేస్తున్నా కేంద్ర మోడీ ప్రభుత్వం తన కార్పొరేట్ అనుకూల చట్టాలను వెనక్కి తీసుకోవాలని, ఉత్తరప్రదేశ్‌లో కార్యక్రమం ముగించుకొని వెళ్తున్న రైతులపై కేంద్ర హోంశాఖ సహయ మంత్రి అజయ్‌మిశ్రా కుమారుడు అశిష్‌మిశ్రా కాన్వైతో తొక్కించి 4గురు రైతులను పొట్టన పెట్టుకోవడం, మరోనలుగురు మృతికి కారణమైన ఈ నరహంతకునిపై హత్య కేసు నమోదుచేసి సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని ఇంత జరిగినా మోడీ స్పందించకపోవడం దుర్మార్గమని అజయ్‌మిశ్రాను కేంద్ర మంత్రి పదవినుండి బర్తరఫ్ చేయాలని, 3 నల్లచట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ జె. ఎర్నినాయుడు, వైస్ ప్రెసిడెంట్ గణేష్, వై. దేముడుబాబు(జింతాన్) గురునాథ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహోత్సవాల సందర్భంగా ఉచిత దర్శనానికి బయలుదేరిన భక్తులు

గొలుగొండ : గొలుగొండ మండలం నుండి సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో నిర్మించిన దేవాలయాల ప్రజలకు నేడు సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నర్సీపట్నం డివిజన్ నుండి 10 బస్సులతో తిరుపతి దేవస్థానంకు బ్రహోత్సవాలు సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా దర్శించుకునేందుకు బయలుదేరారు. గొలుగొండ మండలంలో పాగచెట్లపాలెం, జోగంపేట, గొలుగొండ గ్రామాల నుండి 45 మంది ప్రయణించారు.




బయలుదేరుతున్న బస్సు

# లక్ష్మీ నరసింహస్వామి నమ్మిన భక్తులను అనుగ్రహిస్తాడు

## - నటి హేమ సుధా





సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి వారిని సోమవారం నాడుతెలుగు చలన చిత్రరంగంలో 500 కు పైగా నటించిన ప్రముఖ నటి టి.హేమ సుధ సింహాచలేసుని సన్నిధికి విచ్చేసి...

స్వామివారి దర్శనం చేసుకుని పరవశం తో స్వామివారి మహత్యం ను కొనియాడారు స్వామివారి మహత్యము వలన ఆమె తనకు అనుభవమైన సంఘటల ను మీడియా ముఖముగా వివరించారు. స్వామి వారిని నమ్ముకున్న వారికి అండగా నిలిచి కాపాడుతాడని అంతేకాదు ఆయన భక్తులకు ఎల్లవేళలా కరుణా కటాక్షాలు కురిపిస్తాడని తెలిపారు.కనుక స్వామివారి ని ప్రతి ఒక్కరూ దర్శించి ధన్యులు కావాలని ఆకాంక్షించారు.

## లింగ నిర్ధారణ నేరం..

# అవగాహనల్లో అంగన్వాడీలు అమోఘం

**వ్యాక్సినేషన్ ను వేగవంతం లో అంగన్వాడీలు పాత్ర కీలకం అంటూ ప్రశంసలు**





విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : కరోనా నియంత్రణలో భాగంగా వ్యాక్సినేషన్ ప్రక్రియ వేగవంతం లో అత్యధికంగా శ్రమపడిన, దోహదపడిన, అంగన్వాడీలను ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించింది. లింగ నిర్ధారణ నేరం అనే విషయం పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గానూ.

.ఇందులో భాగంగా నర్సీపట్నం ప్రాజెక్టు పరిధిలోని కొంతమందిని పీహెచ్సీలు వారీగా ఎంపిక చేసి వారికి ప్రశంసా పత్రాలను డిప్యూటీ డిఎంఅండ్హెచ్ఓ జే ప్రశాంతి వీరికి అందజేశారు. గొలుగొండ మండలం చీడిగుమ్మల నుండి రొంగల సత్య ,రోలుగుంట మండలం కేంద్రం నుండి జగద,యమ్ కే పట్నం నుండి రాజేశ్వరి వేములపూడి నుండి గడమాల ఆశాజ్యోతి తదితరులకు ప్రశంసా పత్రం అందజేసి వారిని ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ అటు ఐసి డిఎస్ సేవలు సంపూర్ణంగా అందిస్తూనే... ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సిడిపిఓ జీ.వి.రమణి ఆదేశాలకు అను గుణంగా వ్యాక్సినేషన్ ప్రక్రియ వేగవంతం చేయడంలో నర్సీపట్నం లోని ప్రాజెక్టులోని అంగన్వాడీలు అంతా కృషి చేశారని వారు తెలిపారు.




**అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా అనంతగిరి పీహెచ్‌సి కోండిభ సచివాలయం ఏయన్ఎమ్ జన్ని రత్నకుమారి కు బెస్ట్ గా ఏయన్ మంచి పాడేరు ఎడిఎం & హెచ్ఓ లీలాప్రసాద్ చేతుల మీదుగా ప్రశంశా పత్రం ఇవ్వడం జరిగింది.**

# సచివాలయాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి



విశాఖ జిల్లా (నర్సీపట్నం) : సంక్షేమ పథకాలలో అనర్హులను ఏరివేయాలని, అర్హులకు అన్యాయం జరగరాదని విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎమ్ వేణుగోపాల్ రెడ్డి సచివాలయ సిబ్బందికి సూచించారు. సోమవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో పెద్ద బొడ్డేపల్లి లోని సచివాలయాన్ని సందర్శిం చారు. ఈ సందర్భంగా సచివాలయం లో ఉండాల్సిన నియమ నిబంధనలు పైన, అమలవుతున్న సంక్షేమ పథ కాల పైన వారిని వివరాలు అడిగి తెలుసు కున్నారు. దరఖాస్తులు పరిష్కరించడంలో ఆల స్యం కాకూడదని ఆయన వారికి సూచిం చారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నర్సీపట్నం ఆర్డీవో గోవిందరావు, తాసిల్దార్ విఆర్ఓ తదితరులు ఉన్నారు.

## ఏపీ, తెలంగాణా లో కొండపల్లి బొమ్మలకు నివాళులర్పిస్తూ 3 డీ ప్రొజెక్షన్ మ్యాంపింగ్ తో టాటా టీ చక్ర గోల్డ్

విశాఖపట్నం: తమ తాజా బ్రాండ్ కార్యక్రమంలో భాగంగా, దక్షిణ భారతదేశంలో రెండవ అతిపెద్ద టీ బ్రాండ్, టాటా టీ చక్ర గోల్డ్ నేడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలోని ప్రతిష్టాత్మక అంశాలను వేడుక చేస్తూ....విశాఖపట్నంలోని బీచ్రోల్ వెలుపలి భాగంలో భారీ 3 డీ ప్రొజెక్షన్ మ్యాపింగ్ షోను నిర్వహించింది. ఏపీ మరియు తెలంగాణా రాష్ట్రాలలో వినూత్నమైన కళారూపాలు అయినటువంటి కొండపల్లి బొమ్మలు, కూచిపూడి నృత్యం మరియు కలంకారి డిజైన్లు ఉన్నాయి.పూర్తి సరికొత్త చక్ర గోల్డ్ ప్యాక్లను ప్రత్యేకంగా ఏపీ మరియు తెలంగాణా కోసం డిజైన్ చేశారు. కొండపల్లి బొమ్మలను అత్యంత అందంగా ఈ ప్యాక్లపై ముద్రించారు.ఈ నూతన ప్యాక్ గురించి టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, ఇండియా అండ్ సౌత్ ఆసియా, ప్యాకేజ్డ్ బేవరేజస్, అధ్యక్షులు పునీత్ దాస్ మాట్లాడుతూ " ఏపీ మరియు తెలంగాణా రాష్ట్రాలలో మా బ్రాండు మరింతగా బలోపేతం చేయాలనే మా ప్రయత్నంలో భాగంగా, మేము మా ప్యాక్ ను తెలుగుకు గర్వకారణంగా నిలిచే అంశాలతో నింపి విడుదల చేశాం. అత్యద్భుతమైన పనితనం కారణంగా ప్రపంచ ప్రసిద్ధిగాంచినవి కొండపల్లి బొమ్మలు. ఈ కళను భద్రపరుచు కోవడంతో పాటుగా భావితరాలకు అందించాల్సిన అవసరముంది. నిర్దిష్టమైన సాంస్కృతిక అంశాలతో వినియోగదారులను నిమగ్నం చేయడంతో పాటుగా మా హైపర్ లోకల్ వ్యూహానికి అనుగుణంగా ఉన్నందున రాష్ట్రంలోని ఇతర విభిన్నమైన కళాంశాలతో ఆసక్తికరంగా మిళితం చేసి సృజనాత్మకంగా వీటిని తీసుకురావడం పట్ల సంతోషంగా ఉంది " అని అన్నారు.

# గృహ సంపర్క్ అభియాన్ కార్యక్రమం



భీమునపట్నం : గృహ సంపర్క్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా ఆనందపురం మండలంకు విస్తారక్ గా విచ్చేసిన ఉప్పాడ అప్పారావు ,బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్ హాజరయ్యె, మండల పార్టీ అధ్యక్షుడు,మీసాల రాము నాయుడు ఆధ్వర్యంలో 30 మంది, బిజెపి కుటుంబాలను, అలాగే, వెల్లంకి, వేములవలస,బి. పి. కల్లలు,ఆనందపురం, పెద్దిపాలెం, నీల కుండీలు జంక్షన్, గ్రామలలో బిజెపి పార్టీ సీనియర్ కార్యకర్తల కుటుంబాలనీ కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు .వాక్సినేషన్, ఫ్రీ రేషన్ బియ్యం ఫంపినీ విధానం, ముద్ర రుణాలు, మంజూరు తిరిగి చెల్లించిన వారు, మరలా కొత్త రుణాలు గురించి, కార్యకర్తలకు, అవసర మైనవి, తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో...

ఆనందపురం మండల ఉపాధ్యక్షులు, ఆర్. గోవిందరావు, గంధ్రిటి వెంకటరావు ప్రధాన కార్యదర్శి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శిలు గండి లక్ష్మీరావు, మహిళా మోర్చా అధ్యక్షులు, అలమండ లక్ష్మి, కార్య కర్తలు ఉప్పాడ శివ,శేఖర్, కొమ్ము శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ దేవి అవతారంలో రత్నగిరి కనకదుర్గమ్మ



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం కొండ దిగువన తొలి పావాంచాలా వద్ద ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రులలో భాగంగా ఐదవ రోజైన సోమవారం కనకదుర్గమ్మ అమ్మవారు అన్నపూర్ణా దేవి అవతారం లో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవార్ని భక్తులు భక్తి శ్రద్ధలతో పూజించి తీర్ద,ప్రసాదములు స్వీకరించారు.



# వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు బొద్దపు

పరవాడ : వైసీపీ పరవాడ మండలపార్టి అద్యక్షులుగా బొద్దపుచిన్నారావును పార్టిఅదిష్టానం ప్రకటించిందనీ సోమవారం అయన ఒకప్రకటనలో తెలిపారు.ఎప్పటి నుండో పార్టికి చేస్తున్న సేవలును గుర్తించి అదిష్టానం మండలవైసిపి అద్యక్షులుగా ప్రకటించింది అన్నారు. ఈమేరకు అయన స్దానిక శాసనసభ్యులు అన్నంరెడ్ధి అదీప్ రాజ్ కు,ఎంపిపి పైలవెంకటపద్మలక్ష్మిశ్రీనువాస్ కు జడ్పిటిసి పియస్ రాజ్ కుమరియు మండలస్దాయి నాయకులు అందరికీ బొద్దపు చిన్నారావు ప్రత్యేక దన్యవాదములు తెలిపారు. ఈసందర్భంగా అయన మాట్లడుతూ పార్టి అభివృద్దికి అహర్నిసులు కష్టపడతాను అని తెలిపారు.

# చేతి కర్రలు అందజేత



కొయ్యూరు : ఇటీవల ప్రమాదానికి గురై నడవలేని పరిస్థితిలో ఉన్న కొయ్యూరు మండలం ములగలమెట్ట పంచాయతీకి చెందిన మల్లీ బాబు చేతి కర్ర కావాలని నేను సైతం చారిటబుల్ పౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్‌ను కోరడంతో వెంటనే స్పందించి స్వయంంగా మల్లీ బాబు ఇంటికి వెళ్లి చేతి కర్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బడ్డు సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

# వేడుకగా శ్రీ వెంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు



విశాఖపట్నం : వైదిక విజ్ఞాన విపంచి శంకర మఠం సంయుక్త ఆధ్వర్యంలో హిమాన్సు ప్రసాద్ గారి సారధ్యంలో విశాఖపట్నం ద్వారకానగర్ శంకర మఠం ప్రాంగణంలో చల్లని వాతావరణంలో ఉభయ దేవేరులతో కూడిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు దశ విధ దివ్య మంగళ నక్షత్ర హారతులతో మంగళ ధ్వని వేద మంత్రోచ్చారణ అన్నమాచార్య సంకీర్తన నృత్య ములతో ఆధ్యాత్మికతను పంచుతూ వేడుకగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి శ్రీ వేంకటేశ్వర స్వామిని అధిష్టింపజేసిన ఉత్సవ వరులతో వేదిక పరిపూర్ణమైన ఆధ్యాత్మికతను సంతరించుకుంది ఈ కార్యక్రమంలో హిమాన్సు ప్రసాద్ హరి భానుప్రసాద్ ఉమా దంపతులు ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ వైదిక విజ్ఞాన విపంచి శంకర్ మఠం ప్రతినిధులు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు ఈనెల 15వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భక్తులు పాల్గొని శ్రీ వెంకటేష్ స్వామి వారి కటాక్షం పొందమని %ష్ట్రఱఎఎంబ% ప్రసాద్ కోరుచున్నారు.

# ఘనంగా గురునాధరావు జయంతి



అనకాపల్లి : మండలంలోని మార్టూరు సచివాలయంలో సోమవారం మార్టూరు సచివాలయంలో సోమవారం దివంగత మాజీ మంత్రి గుడివాడ గురునాధరావు జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈసంధర్భంగా గ్రామ సర్పంచ్ కరణం రెవెన్యూ నాయుడు, ఎంపిటీసీ సుద్దే రాజా చంద్రరావులు జయంతి కేక్‌ను కట్ చేసి మాట్లాడారు. గురనాధరావు ప్రజల గుండెల్లో నిలిచిపోయిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఆయన సేవలు మరువలేనివని అన్నారు.

ఆయన బాటలోనే తన తనయుడు అమర్‌నాద్ నడుస్తు ప్రజల మన్ననలు పొందుకోవడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యంగ్ స్టార్స్ మహిళా సంఘం వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

విశాఖపట్నం : శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి శరన్నవ రాత్రుల్లో భాగంగా మన 17వ వార్డు పెదవాల్తేరు గ్రామంలో...

యంగ్ స్టార్స్ మహిళా సంఘం వారి ఆధ్వ ర్యంలో నిర్వహించిన అన్నదాన కార్య క్రమంలో మన 17వ వార్డు కార్పొరేటర్ గేదెల లావణ్య నాగరాజు పాల్గొని భక్తులకు అన్నప్రసాదం అందజేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వ విధానం

విజయనగరం : ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వ విధానం అని ఎ.పి.ఎస్.ఆర్టీసీ బోర్డు డైరెక్టర్ మరియు విజయనగరం జోన్ చైర్ పర్సన్ గదల బంగారమ్మ చెప్పారు. విజయనగరం ప్రాంతీయ అధికారి కార్యాలయంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెను వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉద్యోగుల ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కారించాలని ఫెడరేషన్ నేతలు కోరారు. 2018 నుండి 2020 వరకు రావాల్సిన లీవ్ ఎన్ క్యాష్ మెంట్ ఇప్పించాలని, అలాగే ఎస్.ఆర్.బి.ఎస్., ఎస్.బి.టి మొత్తాలను ఇప్పించి ఉద్యోగుల పడుతున్న ఆర్థిక అవాసరాలు నుండి కాపాడాల్సిన అవసరం ఉందని ఆమెకు తెలిపారు. 01-01-2020 నుండి ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా చేసిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆమె అన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలిమర్ల జడ్పీటీసీ గదల సన్యాసి నాయుడు, వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఆర్.డేవారాజులు, జి.శ్రీనివాసరావు, ఉప ప్రధాన కార్యదర్శి ఎస్.కె.హాబీబ్, జోనల్ అధ్యక్షుడు ఎ.వి.వి.ఎస్.నారాయణ, విశాఖ రీజియన్ కార్యదర్శి ఎస్.వి.రావు, వాల్తేర్ డిపో అధ్యక్ష, కార్యదర్శి సాంబాబు, ఎం.సి. ఎహ్.బాబు, గ్యారేజి కార్యదర్శి జి.వి.జి.శంకర్ రావు, మద్దిలపాలెం డిపో ఎం.ఏ.నాయుడు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## సహాయం చేయడంలో ఉన్న ఆనందానికి ఏదీ సాటిరాదు

## 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు



విశాఖపట్నం : సహాయం చెయ్యడంలో ఉన్న ఆనందానికి ఏదీ సాటిరాదని కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జీవీఎంసీ 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు అన్నారు. సోమవారం వార్డులో నివసిస్తున్న నవ వధువు నరవ జ్యోతి స్వరూప కు చీర,జాకెట్, తాళి బొట్టు, పసుపుకుంకుమలు అందచేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ట్రస్ట్ ప్రారంభం నుంచి ఎంతోమంది కి తాళిబొట్లు అందచేశానని తెలిపారు.వధువు నరవ జ్యోతి స్వరూప మాట్లాడుతూ దసరా నవరాత్రుల రోజుల్లో పరమ శివ భక్తుడు,ే నవాతత్పరుడు కందుల నాగరాజు చేతుల మీదుగా పసుపు కుంకుమలు,తాళి బొట్టు తీసుకోవడం జీవితంలో మరపురాని అనుభూతినిస్తోందన్నారు.ఎంతోమంది వధువులు అయన చేతుల మీదుగా తాళిబొట్లు తీసుకుని చక్కగా సంసారాలు చేసుకుంటున్నారన్నారు.

# మహిళా అభ్యున్నతే సీఎం జగనన్న ఎకైక లక్ష్యం

## పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్






పరవాడ : పరవాడ మండల కేంద్రమైన మేజర్ పంచాయతీ పరవాడ గ్రామంలో సంతబయలు వద్ద ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పొదుపు సంఘాల అక్క చెల్లమ్మలకు బాసట గా వై.ఎస్.ఆర్ ఆసరా 2 వ విడత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ , పరవాడ మండలం ఎంపిపిపైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాసరావు , పరవాడ జడ్పీటిసి పైల సన్యాసిరాజు విచ్చేశారు.ముందుగా మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి డ్వాక్రా మహిళలు పాలుఅభిషేఖం చేసి, అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. రాష్ట్ర సిఇసిసభ్యులు,పరవాడ ఎంపీటీసీ 2 పైల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 7,97,000 పొదుపు సంఘాల్లో ఉన్న 78,76,000 మంది అక్కచెల్లెమ్మలు 2019 ఏప్రిల్ నాటికి రూ.25,517 కోట్లు బ్యాంకులకు బాకీ పడ్డారని తెలిపారు. ఈ మొత్తాన్ని 4 విడతల్లో ఉచితంగా వారి చేతికే అందిస్తామని ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గారు ఇచ్చిన మాటకు కట్టుబడి తొలి ఏడాది రూ. 6,318 కోట్లను అందజేయడం జరిగిందని, రెండో ఏడాది రూ. 6,440 కోట్లను డ్వాక్రా మహిళలకు జమ చేయడం జరిగిందని తెలిపారు. పరవాడ మండల లో 1006 డ్వాక్రా సంఘాల మహిళలు కు రూ.11.46 కోట్ల రూపాయల రుణమాఫీ డబ్బులను జమ చెయ్యడం జరిగింది అని తెలిపారు. ఈ %హ=% ఆసరా ద్వారా అర్హత పొందిన డ్వాక్రా సభ్యులు సంఖ్య 11,066 మంది. వారందరికీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి వై.ఎస్.ఆర్ ఆసరా పథకం ద్వారా రెండో విడత గా 11.46 కోట్లు రూపాయలను రుణమాఫీ చెయ్యడం జరిగింది అని తెలిపారు.రాష్ట్రంలోని మహిళల ఆర్థిక స్వావలంబన, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని, వేల కోట్లు వెచ్చిస్తూ ఆ దిశగా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి అక్కచెల్లమ్మా సంతోషంగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆకాంక్ష అని పేర్కొన్నారు. నవరత్నాల పేరుతో అన్ని వర్గాల వారినీ ఆదుకునేలా అమలు చేస్తున్న పథకాలు దేశ చరిత్రలోనే కలికితురాయి వంటివని చెప్పారు. ప్రభుత్వం ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి మంచి పనులు చేస్తున్నప్పటికీ కొంతమంది అర్థం లేని విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం పరవాడ మండలం ఎంపిపి పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ వారి అభివృద్ధికై ఆర్థిక చేయూతనందిస్తూ మహిళలను అన్ని రంగాలలో అగ్రస్థానం లో నిలబెడుతున్నదని అని అన్నారు. పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు మాట్లాడుతూ జగనన్న తన పాదయాత్రలో ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా పాటిస్తూ మహిళలకు ఆర్థిక చేయూత నందించి వారు స్వయం శక్తితో నిలబడే విధంగా కృషి చేస్తున్నారన్నారు. గత సంవత్సరం కరోనా లాక్ డౌన్ సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి తాను ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడత వై.ఎస్.ఆర్ ఆసరా పథకాన్ని అమలు చేసారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యదిక టెస్టులు, వ్యాక్సినేషన్ వేసిన ఘనత మన రాష్ట్రానిదే అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కులమతాలు, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను పారదర్శకంగా నూటికి నూరు శాతం అందజేస్తున్నారన్నారు.

రాష్ట్రంలో 23 రకాల పథకాలు ప్రస్తుతం అమలు జరుగుతున్నాయన్నారు. ఈ పథకాలు ద్వారా ప్రతి కుటుంబం సంవత్సరానికి 50 వేల నుండి లక్ష రూపాయల వరకు లబ్ది పొందుతున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విదంగా సంక్షేమ కేలండరును అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి అని కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గ ఇంచార్జి అన్నంరెడ్డి అజయ్ రాజ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు , పరవాడ మండలం వైస్ ఎం.పీ.పీ బంధం నాగేశ్వరరావు , పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు , గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, వెన్నలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు, పీ.బోనంగి సర్పంచ్ బండారు కల్పన రాజ్ శేఖర్, భారణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్ , పిఎసియస్ చైర్మన్ బురద రాజు , మాజీ అర్ ఇసియస్ చైర్మన్ చల్ల కనకరావు, కలపక సర్పంచ్ బోండా కనకరావు, నాయుడు పాలెం సర్పంచ్ కుంద్రాపు వరలక్ష్మి సీతారామయ్య , తిక్కవాన్నిపాలెం సర్పంచ్ చేపల మసేను, పరవాడ మండలం లో గల ఎం.పీ.టి.సి లు, వెలుగు ఎపిఎంసాయి రమేష్, పరవాడ ఎంపిడిఒ హేమ సుందర రావు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, డ్వాక్రా మహిళలు, వై.ఎస్.ఆర్.సి.పీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇలా జరగడం ఇదే మొదటిసారి, వైసీపీ శ్రేణుల్లో ఆనందోత్సాహం

## ఆసరా మీటింగ్లో ఎమ్మెల్యే ఎంపీపీ జడ్పిటిసి లకు ఘనంగా సన్మానం

## మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం అన్న ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్





విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : నర్సీపట్నంలో మండల పరిషత్ కార్యాలయం వెలసిన నాటినుండి నేటి వరకు ఇంత భారీ సంఖ్యలో మహిళలతో సమావేశం ఏర్పాటు చేయడం ఇదే మొదటిసారి అని వైసీపీ శ్రేణులు ఆనందాన్ని వ్యక్తం చేశారు ప్రత్యేకించి డ్వాక్రా మహిళలు జీవన అభివృద్ధి స్టాళ్లను ఏర్పాటు చేశారు పార్టీ అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో..ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ మాట్లాడుతూ..మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగానే ప్రతి సంక్షేమ పథకం నేరుగా మహిళల పేరుతో అందించడం జరుగుతుందని అన్నారు. సమావేశం ప్రారంభానికి ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి మహిళలతో కలిసి పాలాభిషేకం చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిణి సరోజిని జెడ్పిటిసి సుకల రమణమ్మ, వైయస్సార్ సిపి పార్టీ అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, ఎంపీపీ సుర్ల రాజేశ్వరి మాట్లాడిన అనంతరం ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ, వైయస్సార్సీపి ప్రభుత్వం గడచిన రెండు సంవత్సరాలలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత దేశం మొత్తం మీద జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానిదే అన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటకే సంక్షేమ ఫలాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు.రానున్న రోజుల్లో నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేయడానికి మీ అందరి సహకారం కావాలని ఆయన మహిళలను కోరారు. అనంతరం వైయస్సార్ ఆసరా పథకం ద్వారా మండలానికి రెండవ విడత మంజూరైన 6 కోట్ల,1 లక్షా,66 వేల 500 రూపాయల చెక్కును ఆయన విడుదల చేశారు. అనంతరం ఐకేపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఎంపీపీ కి జడ్పిటిసి కి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, మెప్మా పీ డి మరియు మండలం ప్రత్యేక అధికారిణి సరోజిని, ఏరియా కోఆర్డినేటర్ పి.రమణ, ఎంపీడీవో జయ మాధవి, ఐకేపీ అధికారులు గోవిందరావు ,శ్రీరామ్ ,మంగ ఎంపిడిఓ కార్యాలయ పరిపాలన అధికారి రమణబాబు, ఎరకన్నపాలెం వైస్ సర్పంచ్ సుర్ల చంద్రశేఖర్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# కొండవాలు ప్రాంత ప్రజలకు సేవ చేయడం అదృష్టం

## - 48 వ వార్డు శ్రీనివాస్ నగర్లో నూతనంగా నిర్మించిన రోడ్డును ప్రారంభించిన కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు



కంచరపాలెం : గ్రేటర్ విశాఖ 48 వ వార్డు శ్రీనివాస నగర్ కొండవాలు ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం నిర్మించిన సి సి రోడ్డు ను కార్పొరేటర్, భారతీయ జనతా పార్టీ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ కొండవాలు ప్రాంతంల్లో ప్రజల సౌకర్యార్థం సి సి రోడ్డు నిర్మించి దానిని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో అభిమానించి ఆదరించి కార్పొరేటర్గా గెలిపించినందుకు వారికి సేవ చేసే వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించే అవకాశం రావడం అదృష్టం అని ప్రజలు ఇచ్చిన ఈ అధికారాన్ని నిరంతరం ప్రజల కోసమే వినియోగిస్తామని తెలియజేశారు.



# గ్రీవియన్స్ కు అనూహ్య స్పందన

**- ఆర్డీవో కార్యాలయంలో పోటెత్తిన ప్రజానీకం. - స్పందనకు 695 అర్జీలు**

**స్పందనలో తీసుకున్న అర్జీలకు ఈ నెల 25వ తేదీ లోపల పరిష్కారం చేయాలి..**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లిఖార్జున..**



నర్సీపట్నం : నర్సీపట్నం లో ఏర్పాటు చేసిన లిస్పందనలి కార్యక్రమానికి చుట్టుప్రక్కల మండలాలు,గ్రామాలకు చెందిన ప్రజలు ఉదయం నుండే సబ్ కలెక్టర్ కార్యాలయానికి తరలి వచ్చారు.జిల్లా కలెక్టర్ డా ఏ మల్లిఖార్జున, జాయింట్ కలెక్టర్ ఎం వేణు గోపాలరెడ్డి, జాయింట్ కలెక్టర్ హౌసింగ్ కల్పనా కుమారి, ఆర్డీవో ఆర్ గోవిందరావు లు స్పందన లో పాల్గొని ప్రజల సమస్యలను ఆలకించి వారి వినతులను స్వీకరించారు. సోమవారం నర్సీపట్నం డివిజన్ పరిధిలో జరిగిన స్పందన కార్యక్రమం లో 695 అర్జీలను స్వీకరించారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులకు వారి అర్జీలను పరిశీలించి ఈ నెల 25 తేదీ లోపు గా నిర్దేశించిన సమయంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా లో గల ప్రజల సమస్యలను తెల్సుకొని సత్వరంగా పరిష్కరించేందుకు జిల్లాలో ప్రతీ డివిజన్ పరిధిలో స్పందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతున్నదన్నారు. ఈ విధంగా అన్ని డివిజన్ లలో ఒక్కొక్క వారం స్పందన నిర్వహించి ప్రజల సమస్యలను , అర్జీలను తీసుకోవడంజరుగుతుందన్నారు. స్పందన కార్యక్రమం లో అధికంగా భూ సంబంధిత, హౌసింగ్, రేషన్ కార్డులు, పింఛన్లకు సంబంధించిన అర్జీలు వచ్చాయని కలెక్టర్ తెలిపారు.

# ఉత్తరాంధ్ర అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం



మధురవాడ : మహా విశాఖ, రుషికొండ సాగరతీరంలో 75 వ అమృత్ కా ఆజాదీ మహోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ ప్రారంభించారు. ముందుగా వివిధ పాఠశాలలు నుంచి వచ్చిన విద్ర్యార్థులతో కలిసి సాగరతీరంలో ర్యాలీని నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నాడు ఎంతో మంది ప్రాణ త్యాగాల ఫలితమే మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి నేటికీ 75 ఏళ్లు పూర్తయిందని అన్నారు. దేశ ప్రధాని పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉత్తరాంధ్ర లో ఉండే ప్రజలందరూ అభివృద్ధిని కాంక్షిస్తున్నారని కనుక విశాఖను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి జగన్ ముఖ్య ఉద్దేశమని, అందుకే పరిపాలన రాజధానిగా ప్రకటించారని అన్నారు. రుషికొండ బీచ్ కు బ్లూ ఫ్లాగ్ సర్టిఫికెట్ రావటంతో పర్యాటకులు సంఖ్య పెరిగిందని, వ్యవసాయం ద్వారా రాష్ట్రానికి 64 శాతం ఆదాయం వస్తే మరింత ఆదాయం టూరిజం ద్వారానే వస్తుంది తెలిపారు. రాష్ట్రంలో 13 స్టార్ హోటల్స్ ను ఏర్పాటు చేసి పర్యాటకంగా అభివృద్ధి చేయమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారన్నారు. త్వరలోనే భోగాపురం ఎయిర్ పోర్ట్ కు శంకుస్థాపన చేయటానికి ముఖ్యమంత్రి వస్తున్నారని తెలిపారు. అనంతరం జాయింట్ కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ దేశం లో సుందరమైన బీచ్ లలో మన రుషికొండ బీచ్ ఎంపిక కావడం ఎంతో ఆనందించతగ్గ విషయమని అలాగే బీచ్ ను పరిశుభ్రంగా ఉంచుకోవల్సిన భాధ్యత ఎంతైనా మనందరిమీద ఉందన్నారు, జిల్లా ను పరిశుభ్రంగా ఉంచితెనే పర్యాటకులు సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

# వైఎస్ఆర్ ఆసరా పథకం రెండో విడత చెక్కును అందజేసిన మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

భీమునిపట్నం : వై ఎస్ ఆర్ ఆసరా పథకం రెండో విడతలో భాగంగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సోమవారం తగరపువలస, భీమిలి జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్య లో మహిళలు పాల్గొన్ని ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారు. భీమిలి ఎగువపేట లో జరిగిన సమావేశం లో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేదలకు చేయూతనిస్తున్నాయని అన్నారు. కరోనా సమయంలో కూడా సంక్షేమ పథకాలు అమలు చేసిన ప్రభుత్వంగా వైసీపీ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు.గత ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి మరచిందని అన్నారు. హామీలిచ్చి నెరవేర్చని ప్రభుత్వంగా మిగిలిపోతే.ప్వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలోనే అనేక పథకాలు అమలు చేసిందని అన్నారు. గ్రామీణ పేదిరిక నిర్మూలనలో భాగంగా మెప్మా, సెర్ప్ ద్వారా డ్వాక్రా గ్రూపు సభ్యులైన మహిళల అకౌంట్లలో నేరుగా జమ చేస్తారని అన్నారు. ఈ పథకం ద్వారా ఇచ్చే డబ్బులను ఎలాంటి ఆంక్షలు లేకుండా మహిళలు తమ అభివృద్ధిలో భాగంగా ఉపయోగించుకోవాలని మంత్రి అన్నారు. మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దిశ చట్టాన్ని తీసుకొచ్చిందని అన్నారు. కేంద్రం చట్టం చేయలేదని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నా ఈ చట్టం ద్వారా మిగిలిన రాష్ట్రాలకు ఏపీ ఆదర్శంగా నిలిచిందని అన్నారు. బాలికలు, యువతులు స్కూళ్లు, కాలేజీలకు వెళ్లే సమయంలో వారు పడుతున్న ఇబ్బందులను ఓ తండ్రి, అన్న, మేనమామలా ఆలోచించిన సీఎం జగన్ శానిటరీ నేప్ కిన్స్ పంపిణీ చేస్తున్నారని అన్నారు.బెల్ట్ షాపులను అరికట్టడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని అన్నారు. నియోజకవర్గ పరిధిలో బెల్ట్ షాపులను తొలగించాలని పోలీసులను ఆదేశించారు. స్వచ్ఛమైన పాలన ద్వారా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధిని సీఎం జగన్ కాంక్షిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా 1234 వార్డులకు సంబంధించి భీమిలి జోన్ పరిధిలో ఉన్న నాలుగు వార్డ్ లలో సుమారు 1200 స్వయం సహాయక సంఘాలకు చెందిన 2228 మంది సభ్యులకు సుమారురూ. 8.14 కోట్లు చెక్కును, మంత్రి సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కిషోర్ , తహసీల్దార్ కె.వి .ఈశ్వర రావు, భీమిలి జోనల్ కమీషనర్ ఎస్. వెంకట రమణ, ఎంపిపి వాసురాజు,1,4 వార్డు కార్పొరేటర్లు అక్కరమాని పద్మావతి రామునాయుడు , డి కొండబాబు, కో ఆప్షన్ మెంబర్ కొప్పల ప్రభావతి, రెండవ వార్డ్ ఇన్ ఛార్జ్ శిల్ల సరళా రాణి, కరుణాకర్ రెడ్డి, వైసీపీ నాయకులు ఎస్ భాస్కర్ రెడ్డి, జగ్గుపల్లి ప్రసాద్,శిల్ల.వంశీ రెడ్డి, అల్లిపిల్లి. నర్సింగరావు,వాసుపల్లి. కొండబాబు, వాసుపల్లి, ఎల్లాజీరావు (రంగ), బాగం గోపాలరావు, నాగోతి.సింగన్న , సి. హెచ్. గౌరి నాయుడు, జి.సన్యాసిరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "డయల్ యువర్ మేయర్" మరియు "స్పందన" కార్యక్రమములు నిర్వహించిన మేయర్




విశాఖపట్నం :- డయల్ యువర్ మేయర్ కార్యక్రమంనకు 36 ఫోన్ కాల్స్, స్పందనలో 35 ఫిర్యాదులు వచ్చాయని జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. సోమవారం ఆమె జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజనతో కలసి సమావేశ మందిరం నందు ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 1800-4250-0009 ద్వారా డయల్ యువర్ మేయర్ కార్యక్రమం, ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01గంట వరకు "స్పందన" కార్యక్రమం నిర్వహించారు. డయల్ యువర్ మేయర్ కార్యక్రమంలో ఒకటవ (భీమిలి) జోనుకు 03, రెండవ జోనుకు 03, మూడవ జోనుకు 04, నాలుగవ జోనుకు 03, అయిదవ జోనుకు 04, ఆరవ జోనుకు 13, ఏడవ (అనకాపల్లి) జోనుకు 02, ఎనిమిదవ జోనుకు 03, యు.సి.డి. విభాగమునకు 01, మొత్తము 36 ఫిర్యాదులు ఫోను ద్వారా స్వీకరించారు."స్పందన" కార్యక్రమంలో స్వీకరించిన 35 ఫిర్యాదులు: "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు రెండవ జోనుకు 04, మూడవ జోనుకు 08, నాలుగవ జోనుకు 04, అయిదవ జోనుకు 07, ఆరవ జోనుకు 05, ఎనిమిదవ జోనుకు 07, మొత్తము 35 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ ఫిర్యాదులను పరిశీలించిన కమీషనర్ ఉన్నతాధికారులతోను, జోనల్ కమిషనర్లతోను మాట్లాడుతూ డయల్ యువర్ మేయర్, స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకుగాను తగు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎ.వి.రమణి, డాక్టర్ వి. సన్యాసి రావు, ప్రధాన ఇంజినీరు రవి కృష్ణ రాజు, డి.సి.(ఆర్) నల్లనయ్య, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి, చీఫ్ సిటీ ప్లానర్ విద్యుల్లత, జె.డి.(అమృత్) విజయ భారతి, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ సి. వాసిదేవ రెడ్డి, ఎ.డి.హెచ్. ఎం.దామోదర రావు, యు.సి.డి.(పి.డి.) వై. శ్రీనివాస రావు, ఎఫ్.ఎ. ఎ.ఒ. మల్లికాంబ, పర్యవేక్షక ఇంజినీర్లు వినయ్ కుమార్, రాజా రావు, శ్యాంసన్ రాజు, వేణు గోపాల్, గణేష్ బాబు, కె.వి.ఎన్. రవి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రాణదాతలకు గుర్తింపు

## - రోడ్డు ప్రమాద బాధితులకు ఆసుపత్రికి చేర్చితే సత్కారం
## - 'మా' అధ్యక్షుడిగా ఏన్నికైన హీరో మంచు విష్ణుకు శుభాభినందనలు
## - మహిళలు విద్యావంతులు కావడంతోనే మెరుగైన సమాజ నిర్మాణం

### - ఎంపీ (రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం : రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు చుట్టుప్రక్కల వారు తక్షణం స్పందించడంతోనే విలువైన ప్రాణాలు కాపాడుకోవచ్చు. సకాలంలో ఆసుపత్రిలో చేర్చడం ద్వారా ప్రాణ నష్టం జరగకుండా నివారించవచ్చు. ఈ మేరకు ప్రాణదాతలకు గుర్తింపు ప్రోత్సాహం ఇస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన గుడ్ సమారిటన్ పథకం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. రోడ్డు ప్రరమాదంలో సకాలంలో ఆసుపత్రికి చేర్చించే వారికి ప్రోత్సహించేందుకు రూ5000 నగదు పురష్కారంతో పాటు జాతీయ స్థాయి సర్టిఫికేట్ అందజేసి వారిని సత్కరిస్తుంది. ఈ పథకం ఆ నెల 15 వ తేదీ నుండి అమలులోకి వస్తుందని అన్నారు. మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) అధ్యక్షుడిగా గెలుపొందిన యువ హీరో మంచు విష్ణుకు ట్విట్టర్ వేదికగా విజయసాయి రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసారు. ఇదే ఉత్సాహంతో సినీ కళాకారులు, కార్మికులు సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. సమాజంలో బాలికలు, మహిళలు విద్యావంతులు కావడం ద్వారా మాత్రమే మెరుగైన సమాజ నిర్మానం సాధ్యమవుతుందని , సమాజంలో అనాదిగా వస్తున్న లింగ వివక్ష దురాచారాన్ని అరికట్టవచ్చని అన్నారు.

బాలికా విద్యను ప్రోత్సహించడం సామాజంలో ప్రతి ఒక్కరూ భాధ్యతగా గుర్తించి ఆ దిశగా తమ వంతు ప్రయత్నం చేయాలని కోరారు. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గనులు, భూగర్భశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కృష్ణా జిల్లా నూజివీడు శాశన సభ్యుడు మేకా వెంకట ప్రతాప్ గార్ల జన్మదినం సందర్భంగా వారికి ట్విట్టర్ వేదికగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కలకలాం ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.

## ఎంపీ విజయసాయిరెడ్డి కి అభినందనలు తెలిపిన

# వీకేపీసీ -పీఐఆర్ ఛైర్పర్సన్ చొక్కాకుల





సీతమ్మధార : వైస్సార్సీపీ జాతీయప్రదాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ని పార్లమెంట్ కామర్స్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ గా మూడవసారి నియమించిన శుభ సందర్భంగా విశాఖపట్నం కాకినాడ - పెట్రొలియం కెమికల్ & పెట్రోకెమికల్ ఇన్వెస్టుమెంట్ రీజియన్ ఛైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు సోమవారం సీతమ్మధార క్యాంపు కార్యలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్చెం ఇచ్చి అబినందనలు తెలియజేసారు .

**చదవండి చదివించండి విజయభాను**



రాజ్యసభ సభ్యులు,ఉత్తరాంధ్ర వైఎస్ఆర్సిపి పార్టీ వ్యవహారాల ఇన్ఛార్జ్ వి.విజయసాయిరెడ్డి ని విశాఖలోని సీతమ్మధార క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీకాకుళం జిల్లా జడ్పీ ఛైర్పర్సన్ పిరియా విజయసాయిరాజ్ దంపతులు.

## విశాఖ వక్ఫ్ బోర్డు భూములలో నివాసముంటున్న ఇళ్ల క్రమబద్ధీకరణ కోసం కృషి చేస్తా

### - ఎంపీ ( రాజ్యసభ) విజయసాయిరెడ్డి..



విశాఖపట్నం : విశాఖ పెందుర్తి 77 వ వార్డు వక్ఫ బోర్డ్ భూములలో నివాసం ఉంటున్న వారి ఇళ్ల క్రమబద్ధీకరణకు కృషి చేస్తానని విజయసాయిరెడ్డి బాధితులకు హామీ ఇచ్చారు.. ఎన్నో ఏళ్లుగా నివాసముంటున్న తమకు అధికారులు నోటీసులు ఇచ్చారని, కొత్త నివాసాలు కట్టుకుంటుంటే అధికారులు అడ్డంకులు సృష్టిస్తున్నారని బాధితులు విజయసాయి రెడ్డి కి మొరపెట్టుకున్నారు.. దీనికి స్పందించిన విజయసాయి రెడ్డి ఏపీ వక్ఫ బోర్డ్ ఛైర్మన్, విశాఖ జిల్ల కలెక్టర్ తో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తామని బాధితులకు కు హామి ఇచ్చారు.

**- మెడిటెక్ జోన్ అసలైన భూ అర్హులైన నిర్వాసితులకు నష్టపరిహారం అందేలా చూస్తా..**

అలాగే పెందుర్తి పెదగంట్యాడ మండలం నడువురు గ్రామంలో మెడిటెక్ జోన్ ఏర్పాటు వల్ల భూములు కోల్పోయిన నిజమైన లబ్దిదారులకు నష్టపరిహారం అందేలా చూస్తానని విజయసాయిరెడ్డి హామీ ఇచ్చారు. అసలైన లబ్ధిదారులు కాకుండా, బినామీల పేరుతో లబ్ధి పొందారని బాధితులు విజయసాయి రెడ్డి కి వివరించారు. ఈ బాధితుల తరుపున ఎమ్మెల్యే అదీప్ రాజ్, 77 వ వార్డు కార్పొరేటర్ బొట్టు సూర్య కుమారు బదితులు సమస్యను విజయసాయిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు..



కామర్స్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ గా నియమితులై మొట్టమొదటిసారిగా విశాఖ కి విచ్చేసిన ఉత్తరాంధ్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్, రాజ్యసభ సభ్యులు, గురువర్యుల విజయసాయి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన విశాఖ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్.

# డ్వాక్రా మహిళలకు, దివ్యాంగులకు న్యాయం చేస్తా

### - ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడిన విజయసాయిరెడ్డి

విశాఖపట్నం: నగరంలోని సుమారు 13 రైతుబజార్లలో విక్రయాలు నిర్వహిస్తున్న డ్వాక్రా సంఘ మహిళలు, దివ్యాంగులు తమను కొనసాగించాలని, తమ కాలపరిమితి ముగియడంతో ప్రభుత్వం తమను ఖాళీ చేయమని నోటీసులు ఇవ్వడం జరిగిందని , ఇదే జీవనాదారంగా బ్రతుకుతున్న తమకు విక్రయాలు కొనసాగించుకునేలా చర్యలు చేపట్టాలని పలువురు డ్రాక్రా మహిళలు, ప్రత్యేక అవసరములు గల వ్యక్తులు విజయసాయి రెడ్డికి తమ సమస్యను వివరించారు. పిర్యాదుపై స్పందించిన ఎంపి పిర్యాదుదారులతో మాట్లాడుతూ సంబందిత అధికారులతో చర్చించి న్యాయం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. విశాఖపట్నానికి చెందిన బ్రహ్మారెడ్డి తాను అనాదనని, అనాధాశ్రమంలో ఉంటూ ఫిజియోధెరఫీ చదువుకున్నానని తనకు ఎటువంటి జీవనాధారమూ లేదని, ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. లచ్చన్నపేటకు చెందిన దివ్యాంగుడు తనకు ఏదైనా రైతుబజార్లో స్టాల్ ఇప్పించాలని కోరారు. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన వినతులు స్వీకరణ 630 గంటల వరకు కొనసాగింది. సుమారు 200 మంది వివిధ సమస్యలతో మెదటి రోజు నిర్వహించిన ప్రజాసమస్యలు పరిష్కార కార్యక్రమానికి హాజరయ్యారు. మరోవైపు ఇటీవల పదువులు చేపట్టిన పలువురు నేతలు మర్యాద పూర్వకంగా విజయసాయి రెడ్డిని కలుసుకున్నారు.

# లలితా త్రిపురసుందరి అవతారంలో రాజశ్యామల

## - విశాఖ శారదా పీఠంలో కొనసాగుతున్న శరన్నవరాత్రి మహోత్సవాలు



విశాఖపట్నం : విశాఖ శ్రీ శారదాపీఠంలో రాజశ్యామల శరన్నవరాత్రి మత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం అమ్మవారు లలితా త్రిపురసుందరి అవతారంలో దర్శనమిచ్చారు. చతుర్భుజి రూపంలో అమ్మవారిని అలంకరించారు. చెరకు గెడ, పాశం, అంకుశం, పంచబాణాలను చేతపట్టిన లలితా త్రిపురసుందరి అవతారం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అమ్మవారి అవతారానికి పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి, స్వాత్మానందేంద్ర స్వామి పూజలు చేసారు. విశాఖ శ్రీ శారదాపీఠం చేపట్టిన శత చండీయాగం, శ్రీమత్ దేవీ భాగవత పారాయణ, వేద పారాయణ, నవావరణ అర్చన ఐదు రోజులుగా కొనసాగుతున్నాయి. భక్తిశ్రద్ధలతో పీఠార్చన ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి తన స్వహస్తాలతో శ్రీ శారదా స్వరూప రాజశ్యామల చంద్రమౌళీశ్వరులకు పీఠార్చన నిర్వహించారు. విశాఖ శ్రీ శారదాపీఠానికి పరంపరానుగతంగా వచ్చిన ఈ దేవతార్చన శాస్రోక్తంగా సాగింది. పంచాయతనంలో భాగంగా శివుడు, విష్ణువు, గణపతి, అమ్మవారు, సూర్యులను ఈ సందర్భంగా ఆరాధించారు. శివునికి ప్రతిరూపంగా శివలింగాన్ని, విష్ణువుకు ప్రతిరూపంగా సాలిగ్రామాన్ని, గణపతికి ప్రతిరూపంగా శోణ భద్రశిలను, అమ్మవారికి ప్రతి రూపంగా అంబిక (శ్రీచక్రం), సూర్యునికి ప్రతిరూపంగా స్ఫటికలకు అర్చన చేసారు. అలాగే లక్ష్మీ నర్సింహస్వామిని, సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని, శంకరాచార్యులను పీఠార్చనలో ఆరాధించారు. అమ్మవారిని స్తుతిస్తూ లలితా సహస్రనామాలతో అర్చన చేసారు. అభిషేక మంత్రాలుగా నమక చమకాలను, పురుష సూక్తం, శ్రీ సూక్తంలను పఠించారు. లోకశాంతి కోసం వేదపండితులు శాంతి అనువాకాలను చదివారు. పాలు, ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. పీఠార్చన కార్యక్రమంలో చంద్రమౌళీశ్వరులకు, అమ్మవారికి స్వాత్మానందేంద్ర స్వామి 108 హారతులిచ్చారు. అలాగే చతుర్వేద స్వస్తి, అష్టాదశ సేవ, చత్ర చామరాది ఉపచారాలను పీఠార్చన సందర్భంగా దేవతామూర్తులకు సమర్పించారు.

### - శాస్త్రోక్తంగా చంద్రమౌళీశ్వరుల పీఠార్చన

**ఉత్సవాలకు ప్రముఖుల హాజరు**

విశాఖ శ్రీ శారదాపీఠం చేపట్టిన శరన్నవరాత్రి మసూత్సవాలకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మంత్రి ఆవంతి శ్రీనివాస్, అటవీశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ విజయ్ కుమార్ పీఠాన్ని సందర్శించారు. రాజశ్యామల అమ్మవారి ఆలయంలో పూజలు చేసి, పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి, స్వాత్మానందేంద్ర స్వామి ఆశీస్సులు అందుకున్నారు.








**VIJAYABHANU - Visakhapatnam**

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com